

ప్రజావాణిలో దరఖాస్తులను స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్

ప్రజావాణి అర్జీలను వేగంగా పరిష్కరించాలి..

వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి, నవంబరు 4 ప్రభాతవార్త : ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ప్రజల నుంచి స్వీకరించిన ఫిర్యాదులు, అర్జీలను వేగంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్, అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు తో కలిసి హాజరై ప్రజల నుంచి అర్జీలు, వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యలకు పరిష్కారం చూపే బాధ్యత అధికారులపై ఉందన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో 40 దరఖాస్తులు వచ్చాయని కలెక్టర్ తెలిపారు. ప్రజావాణి లో వచ్చిన ఫిర్యాదులు, అర్జీలను పరిశీలించి, సత్వర పరిష్కారం చూపేలా సంబంధిత శాఖల జిల్లా స్థాయి అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను పరిశీలించి, వెంటనే పరిష్కరించేలా తగు చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. సీఎం, జిల్లా మంత్రి ప్రజావాణి నుంచి వచ్చిన,పెండింగ్ లో ఉన్న అర్జీలను సైతం వారంలో పరిష్కరించాలని అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట

బెల్టుషాపులపై ఎక్సైజ్ నియంత్రణేది..!?

- వీధికో బెల్టుషాపు..మందుబాబుల ఊపు
- బెల్టు షాపులతో వైన్‌షాపుల గిరాకీ పుల్లు..మందు బాబుల జేబులు చిల్లు
- బాటిల్‌పై రు.20 నుంచి రు.50వరకు బెల్టుషాపుల అదనపు వడ్డన
- కొన్ని చోట్ల బార్ అండ్ రెస్టారెంట్లను తలపిస్తున్న వైన్‌షాపులు
- చోద్యం చూస్తున్న ఎక్సైజ్‌శాఖ

భూత్పూర్,నవంబరు 4,ప్రభాతవార్త : భూత్పూర్ పట్టణ.రూరల్ ప్రాంతాలలో బెల్టుషాపులు పుట్టగొడుగుల్ని తలపిస్తున్నాయి. అడుగడుగునా,వీధి వీధినా బెల్టు షాపులు దర్శనమిస్తున్నాయి.కిరాణా,బడ్డీకొట్ల ముసుగులో ఆయా షాపుల యజమానులు బాహాటం గా మద్యం బాటిళ్లు విక్రయించడమే కాకుండా,కొన్ని చోట్ల షాపుల వెనకాల సిట్టింగులేర్పాటు చేస్తూ విస్తుతో పాటు విస్మయం కల్పిస్తున్నారన్న విమర్శలు వినవస్తున్నాయి.మంచినీళ్ల బాటిళ్లు అమ్ముతున్నట్లుగా మద్యం, మందు అమ్ముతున్నారంటే ఈ బెల్టు షాపులపై ఎక్సైజ్‌శాఖ నిఘా,పర్య వేక్షణే మాత్రం ఉందో మనకు ఇట్టే అర్థమౌతోంది. ప్రతి గ్రామంలో 10నుంచి 15బెల్టు షాపులు దర్శనమిస్తున్నాయి.దీంతో మందుబాబుల సంఖ్య పెరిగి వీధుల్లో వీరం గం సృష్టిస్తుండడంతో వీధుల్లో నడవాలంటేనే భయమేస్తోందని సానికులు,మహి ళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.వీటితో పాటు కొన్ని చోట్ల వైన్‌షాపులు రెస్టారెం ట్లను తలపిస్తున్నాయని పలువురు విమర్శిస్తున్నారు. వైన్‌షాపుల్లో బీర్లు,విస్కీ, బ్రాందీలను అమ్మడం, కూర్చుని తాగేందుకు పరిమితంగా సిట్టింగ్ అనుమతి తీసుకున్న ఈ షాపులు ఏకంగా పరోక్షంగా బార్ అండ్ రెస్టారెంట్లను తలపించే విధంగా షెట్లనేర్పాటు చేసుకుని మందుతో పాటు స్టఫ్ పేరిట అన్ని రకాల నాన్ విజ్,ఫ్రై వంటకాలను మందు బాబులకు సరఫరా చేస్తూ మందుబాబులను ఆకర్షి స్తున్నారని తెలిసింది. స్టఫ్ పేరిట వైన్‌ఫాపుల పక్కనే అన్ని రకాల ఫ్రైలను అమ్మేందుకు అనుమతి నిస్తూ వారి నుంచి కొన్ని వైన్‌షాపుల యజమానులు పెద్దమొత్తంలో వసూలు చేస్తున్నారనే ఆరోపణలు మందుబాబుల నుంచి బాహా టంగా విన వస్తున్నాయి. భూత్పూర్ పట్టణంలోని మూడు వైన్‌షాపులు దాదాపుగా ఇదే పద్ధతిని కొనసాగిస్తున్నాయని తెలుస్తోంది.బెల్టుషాపులకు ఎంఆర్‌పి రేట్లకంటే రు.5,10లు అదనంగా వసూలు చేస్తూ వైన్‌షాపుల యజమానులు -మిగతా4లో..

పత్తి కొనుగోలు కేంద్రాన్ని

ప్రారంభించిన ఎమ్మెల్యే

ప్రారంభోత్సవంలో మార్కెట్ చైర్మన్, గ్రంథాలయం చైర్మన్ శ్రీనివాసులు

గద్వాల,నవంబరు 4 ప్రభాతవార్త: పత్తి కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే విజయుడు, మార్కెట్ చైర్మన్ దొడ్డప్ప,గ్రంథాలయం చైర్మన్ శ్రీని వాసులు అన్నారు. పత్తి క్వింటాల్ రూ.7521 చొప్పున సిసిఐ కొంటుందన్నారు. నాణ్యమైన పత్తి ఉత్పత్తికి తెలంగా ణ రాష్ట్రంలోని అలం పూర్ నియోజకవర్గం ఎంతో ప్రసిద్ధి గాంచింది అని అలంపూర్ మార్కెట్ యార్డు చైర్మన్ బింగిదొడ్డి దొడ్డెప్ప పేర్కొన్నారు. ఉండవెల్లి మండలం వరిసిద్ధి వినాయక జిన్నింగ్ మిల్లు పత్తి కొనుగోలు కేంద్రంను ఎమ్మెలల్యే విజయుడు చైర్మన్‌లు ప్రారంభించారు. అలంపూర్ మార్కెట్ యార్డు చైర్మన్ బింగిదొడ్డి దొడ్డెప్ప అధికారులతో కలిసి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మార్కెట్ యార్డు చైర్మన్ మాట్లాడుతూ రైతులు పండించిన పత్తి పంటను కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చిన విక్రయించాలన్నారు. క్వింటాల్ పత్తికి 7521 రూపాయలుగా ప్రభుత్వం మద్దతు ధర ప్రకటించడం జరిగిందన్నారు. కావున రైతులు నాణ్యమైన పత్తిని కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చి ప్రభుత్వం మద్దతు ధరలకు విక్రయించాలన్నారు. కొనుగోలు కేంద్రం దగ్గర ఎలాంటి మధ్యవర్తులను, దళారులను సంప్రదించకుండా నేరుగా రైతులు పత్తిని విక్రయించాలని మార్కెట్ యార్డు చైర్మన్ సూచించారు. కొనుగోలు కేంద్రాల దగ్గర ఎలాంటి సమస్యలు ఉన్న తమదృష్టికి తీసుకురావాలన్నారు.ఈకార్యక్రమంలో గద్వాల జిల్లాగ్రంథాలయ చైర్మన్ నీలిశ్రీనివాసులు,అలంపూర్ మార్కెట్‌యార్డు వైస్ చైర్మన్ తనగల సీతారాం రెడ్డి, జోగులాంబ గద్వాల జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు నాగరాజు,మార్కెట్‌యార్డు డైరెక్టర్లు,జోగులాంబ ఆలయ ధర్మకర్తలు, మండల అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

ఫిర్యాదులకు ప్రాధాన్యతనిస్తూ

సత్వరమే పరిష్కరించాలి

నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

ఫిర్యాదులు స్వీకరిస్తున్న కలెక్టర్

నారాయణపేట టౌన్,నవంబరు 04 ప్రభాతవార్త : ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టరేట్‌లోని ప్రజావాణి సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్‌కు విన్నవిస్తూ 15 అర్జీలు సమర్పించారు. కాగా అర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. కార్యక్రమంలో ఆర్డీఓ రామచందర్, ఏఓ జయసుధ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

సమగ్ర సర్వేకు విస్తృత ఏర్పాట్లు..

- 2253 బ్లాక్‌లు..1880 మంది ఎన్యుమరేటర్లు
- ఈనెల 6 నుండి సర్వే నిర్వహణ, ఇండ్ల జాబితా తయారీ
- నేడు, రేపు, మండల, పట్టణ స్థాయిలో ఎన్యుమరేటర్‌లకు సూపర్‌వైజర్‌లకు శిక్షణ కార్యక్రమం
- ప్రజలు తగిన సమాచారం అందించి సర్వేకు సహకరించాలి : కలెక్టర్ విజయేందిర బోయి

మీడియా సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

మహబూబ్‌నగర్ బ్యూరో,నవంబరు 04 ప్రభాతవార్త : సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే (సామూజిక, ఆర్థిక, విద్యా, రాజకీయ, కుల సర్వే) నిర్వహించటానికి జిల్లాలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి తెలిపారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన పత్రికా విలేఖరుల సమావేశంలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే గురించి వివరించారు. ఈనెల 6 నుండి ఇంటింటికి ఎన్యుమరేటర్‌లు వెళ్లి మొదటి దశలో ఇండ్ల జాబితా తయారు చేస్తారని తెలిపారు. ఇండ్ల జాబితా తయారీలో ఇంటి అడ్రస్, కుటుంబ యజమాని పేరు వివరాలు సేకరిస్తారని, ప్రతి ఇంటికి స్టిక్కర్ అంటిస్తారని తెలిపారు. సర్వే నిర్వహణకు జిల్లాలో 2253 ఎన్యుమరేషన్ బ్లాక్‌లుగా ఏర్పాటు చేసినట్లు సరాసరి, 150 ఇండ్లను ఒక బ్లాక్‌గా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 150 నుండి 175 వరకు ఇండ్లను ఒక బ్లాక్‌గా తీసుకోవడం జరిగిందని తెలిపారు. జిల్లాలో సర్వే నిర్వహణకు జిల్లాలో 1880మంది ఎన్యుమరేటర్‌లను నియమించినట్లు కలెక్టర్ వెల్లడించారు.

మీడియా సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

ఒక్కొక్క బ్లాక్‌కు ఒక ఎన్యుమరేటర్, పది బ్లాక్‌లకు ఒక సూపర్‌వైజర్ చొప్పున నియమించినట్లు తెలిపారు. ఎన్యుమరేటర్‌లుగా ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు, అంగన్‌వాడి టీచర్‌లు, పంచాయతీ కార్యదర్శులు, రెవెన్యూ, వివిధ శాఖల సిబ్బందిని నియమించినట్లు తెలిపారు. నవంబర్ 4,5తేదీల్లో ఎన్యుమరేటర్‌లకు మండలం, మున్సిపాలిటీలలో శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు సర్వే నిర్వహణపై అవగాహన కలిగిస్తున్నట్లు తెలిపారు. ఉపాధ్యాయులు పాఠశాలకు హాజరై మధ్యాహ్నం నుండి సర్వే నిర్వహిస్తారని, సెలవు రోజుల్లో పూర్తిగా నిర్వహిస్తారని మిగతా సిబ్బంది ఉదయం నుండి సాయంత్రం వరకు నిర్వహిస్తారని ఆమె తెలిపారు. ఈనెల 6 నుండి మొదట ఇండ్ల జాబితా తయారీ ఇంటి యజమాని, ఇంటి అడ్రస్ వివరాలు తీసుకుని ఇంటికి సర్వే స్టికర్ అతికించడం జరుగుతుందని అన్నారు. ఇండ్ల జాబితా తయారీ తర్వాత పూర్తి వివరాలతో 75 అంశాల్లో వివరాలు సేకరిస్తారని తెలిపారు. ఈ సర్వేను 10 నుండి 15 రోజుల్లో పూర్తి చేయనున్నట్లు వెల్లడించారు. సర్వేకు వచ్చినప్పుడు ఇంటి యజమాని కుటుంబ సభ్యులు ఆధార్‌కార్డు, రేషన్‌కార్డు వివరాలు దగ్గర సిద్ధంగా ఉంచుకోవాలని, సర్వే సిబ్బందికి తగిన సమాచారం అందించి సహకరించాలని తెలిపారు. సర్వే ఆధారంగా భవిష్యత్తులో ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పథకాలకు ఉపయోగపడుతుందని అన్నారు. సర్వే సమాచారం సేకరించి పోర్టల్‌లో డేటా ఎంట్రీ చేయడం జరుగుతుందని అన్నారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేపై ప్రజా ప్రతినిధులు, మీడియా విస్తృతంగా ప్రజలకు అవగాహన కలిగించాలని అన్నారు.

18 సంవత్సరాలు నిండిన వారు ఓటరుగా నమోదు చేసుకోవాలి...

రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జనవరి ఒకటి నాటికి 18 సంవత్సరాలు నిండిన యువత ఓటర్‌గా ఫారం 6 ద్వారా ఈనెల 28 వరకు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిష్కారం...

గతంలో దరఖాస్తు చేసుకున్న ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 98 వేల 220 దరఖాస్తులు రాగా ఇప్పటివరకు రూ. 17 వేల దరఖాస్తులు పరిష్కరించినట్లు తెలిపారు. ఇందులో గ్రామ పంచాయతీలకు సంబంధించి 8190, మున్సిపాలిటీలలో 55199, మహబూబ్‌నగర్ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ పరిధిలో 34831 దరఖాస్తులు ఉన్నట్లు తెలిపారు. ఇంటి యజమానులు ఎల్ఆర్ఎస్ పరిష్కారంకు ముందుకు రావాలని తెలిపారు. ఈ పత్రికా విలేఖరుల సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్రప్రతాప్, డిపిఆర్ఓ శ్రీనివాస్ ఉన్నారు.

కురుమన్న స్వామికి సువర్ణ కాంతులు..

6న అలంకారోత్సవం

చిన్నచింతకుంట,నవంబరు 04 ప్రభాతవార్త : పల్లె ప్రజల ఆరాధ్య దైవంగా, తిరుమల వెంకటేశ్వరుడి ప్రతిరూపంగా కొలవబడుతున్న శ్రీ కురుమూర్తి స్వామి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ఈ ఉత్సవాలలో భాగంగా ఈనెల 6న స్వామివారికి ముక్కెర రాజవంశీయులు చేయించిన విలువైన ఆభరణాలతో అలంకారోత్సవం జరగనుంది. ఆత్మకూరులోని ఎస్‌బిఐలో భద్రపరిచిన ఆభరణాలకు ప్రత్యేక పూజలు నిర్వహించి మధునాపురం మండలం కొత్తపల్లి, దుప్పల్లి గ్రామాల మీదుగా అమ్మాపూర్‌కు చేరుస్తారు. అక్కడ ముక్కెర రాజ వంశీయులైన రాజా సోంభూపాల్ స్వగృహంలో ప్రత్యేక పూజల అనంతరం భారీ ఊరేగింపుగా తీసుకువచ్చి కురుమూర్తి కొండలకు చేర్చుతారు. అక్కడ స్వామివారి ఆభరణాలను లెక్కించి ఆలయ అర్చకులకు అప్పగిస్తారు. రత్నాలు పొదిగిన కిరీటాలు, వజ్రపురాళ్లు, పచ్చలు పొదిగిన మొలగజ్జలు, హస్తాలు, శంకుచక్రాలు, భుజకిరీటాలు, మకర కుండలాలతో శ్రీ కురుమూర్తి స్వామి నిలువెల్లా సువర్ణ భూషితుడై భక్తులకు దర్శనమిస్తారు.

స్వామివారి ఆభరణాలు

జాతరలో నిరంతరం వైద్య సేవలు...

శ్రీ కురుమూర్తి స్వామి జాతరలో నిరంతరం వైద్య సేవలు అందించేందుకు వైద్యారోగ్య ప్రత్యేక వైద్య శిబిరాలను ఏర్పాటు చేసింది. జాతర మైదానంలోని గోవిందా నిలయంలో ఆరోగ్య వైద్య శిబిరంలో భక్తులకు నిరంతరం వైద్య సేవలు అందించేందుకు సిద్ధంగా ఉన్నామని సిసికుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యులు రాహుల్ తెలిపారు. 6,7,8 తేదీలలో అమ్మాపూర్, గూడూరు వెళ్లే కమాన్‌ల వద్ద, కొండపై ఆరోగ్య వైద్య శిబిరాలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ వైద్య శిబిరాలలో అత్యవసర మందులు అందుబాటులో ఉంటాయన్నారు. రెండు అంబులెన్స్‌లు సిద్ధంగా ఉంచామన్నారు. భక్తులకు ఎలాంటి ఆరోగ్య సమస్యలు రాకుండా వైద్య సిబ్బందితో పర్యవేక్షిస్తామన్నారు. రోజుకు విడతల వారిగా ముగ్గురు డాక్టర్లతో పాటు 30 మంది వైద్య సిబ్బందితో వైద్య సేవలు అందించేందుకు ఉంచామన్నారు.

జాతరలో ఆరోగ్య వైద్య శిబిరం

పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి...

శ్రీ కురుమూర్తి స్వామి జాతరలో పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టామని మండల స్పెషల్ అధికారి శ్రీనివాస్ తెలిపారు. జాతరలో చెత్తాచెదారం లేకుండా పరిశుభ్రంగా ఉంచేందుకు ఐదుగురు మండల పంచాయతీరాజ్ అధికారులతో పాటు ప్రతిరోజు 20 మంది పంచాయతీ కార్యదర్శులు అందుబాటులో ఉంటారన్నారు. పారిశుద్ధ్య కార్మికులచే నిరంతరం జాతర ప్రాంగణంలో పరిశుభ్రంగా ఉంచేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. భక్తులకు మంచినీటి ఇబ్బందులు రాకుండా అధికారులు పర్యవేక్షిస్తామన్నారు. జాతరలో వ్యాపారస్తులు తమ దుకాణాల ముందు చెత్త కుండీలను ఏర్పాటు చేసుకోవాలని లేనిపక్షంలో ఆ దుకాణాన్ని మూసివేస్తామని ఆయన తెలిపారు. కోనేరు పరిసర ప్రాంతాలలో పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యత ఇస్తామన్నారు.

అలంకారోత్సవంలో పాల్గొనండి...

శ్రీ కురుమూర్తి స్వామి బ్రహ్మోత్సవాలలో ప్రధాన ఘట్టమైన స్వామివారి అలంకారోత్సవంలో భక్తులు వివిధ పార్టీలకు చెందిన నేతలు అధిక సంఖ్యలో పాల్గొనాలని దేవస్థాన చైర్మన్ గౌని గోవర్ధన్‌రెడ్డి తెలిపారు. స్వామివారి అలంకారోత్సవానికి అన్ని ఏర్పాట్లు చేపట్టినట్లు ఆయన తెలిపారు.

దేవస్థాన చైర్మన్ గౌని గోవర్ధన్‌రెడ్డి

ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తులను

సత్వరమే పరిష్కరించాలి

ప్రజావాణికి 40 దరఖాస్తులు

జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ ఆదేశాలు

ప్రజావాణిలో ప్రజల దరఖాస్తులను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ సంతోష్, అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ

గద్వాల, నవంబరు 4 ప్రభాతవార్త: సోమవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. వివిధ సమస్యల పరిష్కారం కోసం జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజలు సమర్పించిన దరఖాస్తులను జిల్లా అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ, నర్సింగరావు లతో కలిసి జిల్లా కలెక్టర్ అర్జీలను స్వీకరించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజలు ప్రజావాణి కార్యక్రమం ద్వారా అందజేసిన ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించి అర్హతల మేరకు వెంటనే పరిష్కరించే దిశగా అధికారులు కృషి చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల ప్రజల నుండి మొత్తం 40 అర్జీలు వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అవినీతి గురించి బిఆర్ఎస్ మాట్లాడితే హాస్యాస్పదంగా ఉంది..

- కాంట్రాక్టర్లతో కుమ్మక్కై పర్సంటేజ్ దండుకుంది మీ నీచమైన చరిత్ర...
- ఇచ్చిన డబల్ బెడ్ రూమ్‌లో అర్హులకు ఇచ్చిన లెక్కలు అవాస్తవాలే..
- ఏది చేసినా నడుస్తుందనుకుంటే ఎవరు చేసిన పాపానికి వారు బాధ్యులు..
- ప్రస్తుత మంత్రి కాలు పట్టుకుని బ్రతిమాలిన సంస్కృతి నీది కాదా..
- పుట్టపాకల మహేష్, లంకల గోవర్ధన్ సాగర్ మీడియా సమావేశంలో తీవ్ర వ్యాఖ్యలు

సమావేశంలో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ పుట్టపాకల మహేష్

వనపర్తి, నవంబరు 04 ప్రభాతవార్త : గతంలో మీ పాలనలో సిగ్గు లేని రాజకీయాలను చేసి అవినీతి బురద అంటించుకున్న మీరే అవినితి గురించి మాట్లాడుతున్నారు. వనపర్తి పట్టణంలోని నంది హిల్స్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మున్సిపల్ చైర్మన్ పుట్టపాకల మహేష్ మాట్లాడుతూ సిగ్గులేని టిఆర్ఎస్ నాయకులు అవినీతి సొమ్ముతో అందాలం ఎక్కింది నిజం కాదా రాజీవ్ చౌక్‌లో డబ్బాలు వేస్తామని అవినీతి సొమ్ము తీసుకున్నారు. వారికి ఏం సమాదానం చెప్తావు ఫంక్షన్ హాల్ పర్మిషన్ ఇస్తామని అంచాలు తీసుకొని పరిమిషన్ ఇచ్చారా త్వరలో బాధితులను బయటకు తీసుకొస్తాం గతంలో చేసిన అన్యాయాలను అక్రమాలను అన్ని ఆధారాలతో ముందుకు వస్తాం, అక్రమాలను చేసి అవినీతిని కప్పిపుచ్చుకోవడం కోసం మా నాయకునిపై లేనిపోని ఆరోపణలు చేస్తున్నారు. అవినితీకి కబ్జాలు చేసిన మీరు మా నాయకుని గురించి మాట్లాడతారా, ఆవు కంచ మేస్తే దూడ గేట్ నా మేస్తుందా, అలాగే ఉంది మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి మాజీ మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్ అవినీతి బాగోతం అని అన్నారు.రైస్ మిల్లుల బడా వ్యాపారస్తుల వారి ఇంట్లో ఒక పెద్ద ఆఫీసర్ ను ఇంట్లో ఉంచి రైస్ మిల్లులో అవినితీని ఎలా చేయాలి పాఠాలు నేర్చుకున్న బిఆర్ఎస్ నాయకులు, ఆ అవినితి ఆఫీసర్ రెండు రైస్ మిల్లులు పెట్టింది నిజం కాదా రైస్ మిల్లులో అవినితి పాల్పడింది వాస్తవం కాదా గతంలో మంత్రి హోదాలో కేటీఆర్ వచ్చి వనపర్తి టౌన్ హాల్ ఓపెనింగ్ చేశారు.ఏమయింది మరి ఓపెనింగ్ అయిన మొదటి రోజే ఎందుకు తాళాలు వేశారు. కాంట్రాక్టర్ తో కుమ్మక్కై ఎంత కమిషన్ తీసుకుని పనిచేశారు. గతంలో చేసింది అభివృద్ధి కాదు అవినీతి చేశారు.డబల్ బెడ్ రూమ్‌లో అవినీతి రోడ్డు వైండింగ్ లో అవినితి ఉద్యోగాలలో అవినితి ఎక్కడ చూసిన అవినితి వళ్తే కాంట్రాక్టర్లు అభివృద్ధి పనులను ఆపారు. గతంలో కాంట్రాక్టర్లకు పెట్టిన పెండింగ్ బిల్లుల కోసం 250 రూపాయలు తీసుకోవచ్చాం దాదాపుగా 650 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టాం త్వరలోనే అన్ని పూర్తి అయ్యే విధంగా చేస్తాం అని అన్నారు. రాబోయే రోజుల్లో ప్రజలు బిఆర్ఎస్ నాయకుల భరతం పట్టాడానికి సిద్ధంగా ఉన్నారు అని హితవు పలికారు. గ్రంథాలయ చైర్మన్ లంకల గోవర్ధన్ మాట్లాడుతూ..అప్పుడున్న మంత్రి, ఇప్పటి ఉన్న మంత్రి కాలు పట్టుకొని బ్రతిమాలి మూడు మండలాలను కలుపుకున్నది జిల్లా చేసింది వాస్తవం కాదా గతాన్ని మర్చి సోయి లేకుండా బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతున్నారు. నేను పక్కా లోకల్ అని గుర్తు చేస్తున్నా అని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ పాకనాటి కృష్ణ, కాంగ్రెస్ నాయకులు శర్వాందా, ఎల్ఐసి కృష్ణ, వినోద్, వక్స్ బోర్డు నెంబర్ హఫీజ్, అనిల్, ఖాజా బాబా, బషీర్, తదితరులు పాల్గొన్నారు.

అథ్లెటిక్స్ పోటీలకు అల్లీపూర్ క్రీడాకారిణి ఎంపిక

చిన్నచింతకుంట,నవంబరు 04 ప్రభాతవార్త : ఉమ్మడి జిల్లా అథ్లెటిక్స్ పోటీలకు అల్లీపూర్ గ్రామానికి చెందిన క్రీడాకారిణి టి.నందిని ఎంపికైంది. సోమవారం వనపర్తి జిల్లాలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లాస్థాయి అథ్లెటిక్స్ పోటీలలో అండర్ 14 బాలికల విభాగంలో టి. నందిని 200 మీటర్లు 4న100 మీటర్ల రిలే పరుగు పందెంలో మొదటి స్థానంలో నిలిచి బంగారు పతకం సాధించడం జరిగింది. నవంబర్ 5న మహబూబ్‌నగర్ జిల్లాలోని డిఎస్ఏ మైదానంలో జరగబోయే ఉమ్మడి జిల్లా అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికయ్యారు. ఉమ్మడి జిల్లా అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికయ్యారు. ఉమ్మడి జిల్లా అథ్లెటిక్స్ పోటీలకు ఎంపిక అవడంపై తల్లిదండ్రులు, గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు. అథ్లెటిక్స్ పోటీల్లో రాష్ట్ర,జాతీయ స్థాయిలో రాణించాలని వారు కోరారు.

సమాచార హక్కు రక్షణ చట్టం రాష్ట్ర కార్యదర్శిగా మొగిలి శేఖర్

ఉప్పునుంతల,నవంబరు 04 ప్రభాతవార్త : సమాచార హక్కు రక్షణ చట్టం 2005 రాష్ట్ర సెక్రెటరీగా నాగర్‌కర్నూల్ జిల్లా ఉప్పునుంతల మండలానికి చెందిన మొగిలి శేఖర్‌ను నియమించారు. గతంలో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ఇంఛార్జిగా పని చేసిన మొగిలి శేఖర్‌ను రాష్ట్ర మహాసభలో రాష్ట్ర జాయింట్ సెక్రెటరీగా నియమిస్తూ రాష్ట్ర నియామక ఇంఛార్జి చల్ల మాళ్ళ సుధాకర్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ భోజరాజు ప్రశాంత్ చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు. రాష్ట్ర కార్యవర్గం ఎంతో నమ్మకంతో ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని అందరి సహకారాలతో సొసైటీని ముందుకు తీసుకెళ్తానని అన్నారు.ప్రభుత్వ సంక్షేమ పథకాల నిధుల గురించి వాటి వినియోగం గురించి తెలుసుకోవచ్చని, ఈ సమాచార హక్కు చట్టం అనేది ప్రజల చేతిలో ఒక ఆయుధం లాంటిదన్నారు.

రాష్ట్ర జాయింట్ సెక్రెటరీగా మొగిలి శేఖర్

మర్రిపల్లిలో వైద్య శిబిరం..

ఉప్పునుంతల,నవంబరు 04 ప్రభాతవార్త: మండలంలోని మర్రిపల్లి గ్రామంలో సోమవారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి డా.స్వప్న ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. ఇటీవల వైరల్ ఫీవర్‌తో బాలుడు చనిపోవడంతో జిల్లా వైద్య అధికారిని స్వరాజ్యలక్ష్మి ఆదేశాల మేరకు మర్రిపల్లి గ్రామంలో వైద్య శిబిరం నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. అదేవిధంగా గ్రామంలో వైద్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు సంయుక్తంగా ఫీవర్ సర్వే నిర్వహించి, దోమల నివారణ కోసం వైద్య సిబ్బందిచే ఇండ్లలో పైరత్రం స్ప్రే చేశారు. మురుగునీరు ప్రాంతాలను పరిశీలించి పరిశుభ్రంగా ఉంచేలా చర్యలు తీసుకున్నారు. గ్రామ పంచాయతీ వారి సహకారంతో గ్రామంలో ఎక్కడ అపరిశుభ్రం లేకుండా చూడాలని వైద్యాధికారిణి డా.స్వప్న, పంచాయతీ కార్యదర్శి లక్ష్మణ్‌కు సూచించారు. గ్రామంలో నిర్వహించిన వైద్య శిబిరానికి అపూర్వ స్పందన లభించింది. ఈ శిబిరంలో వైద్యాధికారిణి డా. స్వప్నతో పాటు సూపర్‌వైజర్ ప్రభావతి, సుభాకర్, శ్రీనయ్య, పంచాయతీ కార్యదర్శి లక్ష్మణ్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యాధికారిణి డా.స్వప్న

పాఠశాల అభివృద్ధికి లక్ష విరాళం..

అమరచింత నవంబరు 04 ప్రభాతవార్త : అమరచింత పట్టణంలోని జిల్లా ప్రజా పరిషత్ పాఠశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థి ఏపూరి శ్రీనివాసులు కృష్ణవేణి దంపతులు జడ్పీహెచ్ఎస్ పాఠశాల అభివృద్ధికి లక్ష రూపాయల విరాళం చెక్కును మండల ఎంఈఓ భాస్కర్ సింగ్‌కు సోమవారం పాఠశాల ఆవరణలో అందజేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ భాస్కర్ సింగ్ మాట్లాడుతూ చదువుకున్న పాఠశాల అభివృద్ధికి లక్ష విరాళం ఇచ్చిన ఏపూరి శ్రీనివాసులు దంపతులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.అలాగే పాఠశాల అభివృద్ధి కోసం సహకరిస్తున్న వారిని ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరూ తమ పాఠశాలల అభివృద్ధికి తోడ్పాటు అందించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు కృష్ణవేణి ఉపాధ్యాయులు దోమ శ్రీనివాసులు, వైడూర్యమ్మ ,చంద్రశేఖర్ ,వీణ ,చారి ,అరురాధ, రాధిక ,బాలరాజు, సునీత ,కమల, కల్పన ,కృష్ణయ్య, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల అభివృద్ధికి లక్ష విరాళం అందజేస్తున్న పూర్వ విద్యార్థి ఏపూరి శ్రీనివాసులు దంపతులు

పిఎంఎఫ్ఎంఈ యూనిట్ కింద శాంక్షన్ అయిన పిండి గిర్నిని ప్రారంభం

పెబ్బేరు నవంబరు 04 ప్రభాతవార్త : పెబ్బేరు మండలం గుమ్మడం గ్రామానికి చెందిన కట్టగీతాకి పి ఎం ఎఫ్ ఈ కింద మూడు లక్షలు విడుదలై మిషన్స్,పని ముట్టు గిర్ని షాప్‌ను ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా పెబ్బేర్ మార్కెట్ యార్డ్ చైర్ పర్సన్ ప్రమోదిని రెడ్డి, వైస్ చైర్మన్ విజయవర్ధన్ రెడ్డిను సంయుక్తంగా గిర్ని షాపును ప్రారంభించడం జరిగింది. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గౌని యుగేంధర్ రెడ్డి, మాజీ డైరెక్టర్ రాములు, ఏపిఎం మధుసూదన్ రెడ్డి, పెబ్బేరు మండల యువజన కాంగ్రెస్ నాయకులు యం.రాజేష్, గుమ్మడం కాంగ్రెస్ పార్టీ నాయకులు జిల్లెల రామ్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ కురుమన్న, గుమ్మడం గ్రామ మహిళా సంఘం అధ్యక్షురాలు ఇందిరా, మదిలేటి, సుధాకర్, పరుశరాముడు, శాంతన్న, వెంకటేశ్వర్లు, నిరంజన్ రెడ్డి, రాఘవచారి తదితరులు పాల్గొన్నారు.

నూతన షాపును ప్రారంభిస్తున్న అధికారులు

వీపనగండ్లలో జరిగే సిపిఎం పార్టీ మహాసభలకు తరలిరండి..

సిపిఎం మండల కార్యదర్శి డి బాల్‌రెడ్డి

వీపనగండ్ల నవంబరు 04 ప్రభాతవార్త : సంగినేనిపల్లి గ్రామ కమిటీ,బొల్లారం గ్రామ కమిటీల ఆధ్వర్యంలో సంగినేనిపల్లి,కొర్లకుంట గ్రామాలలో ఈనెల 10, 11 తేదీలలో వీపనగండ్లలో జరిగే వనపర్తి జిల్లా మహసభలను జయప్రదం చేయాలని ఇంటింటికి తిరుగుతూ పదో తరగతూ పదో తేదీన జరిగే బహిరంగ సభకు రావాలని పిలుపునిస్తూ, మాస్ క్యాంపెయిన్ సోమవారం నాడు నిర్వహించడం జరిగింది అని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి డి బాల్ రెడ్డి తెలిపారు. ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ ఈనెల 10వ తేదీన జరిగే పార్టీ మూడవ జిల్లా మహసభల బహిరంగసభకు ముఖ్యఅతిథిగా సిపిఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తమ్మినేని వీరభద్రం ఎక్స్ ఎంపి,ఎమ్మెల్యే పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్ వెస్లీ, టి సాగర్, జిల్లా కార్యదర్శి ఎండీ జబ్బార్, సీనియర్ నాయకులు భాస్కర్ రెడ్డి, జిల్లా నాయకత్వం పాల్గొంటున్నారు. ఈ బహిరంగ సభను జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ మహాసభలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజలను సమీకరించే విధానాలపై చర్చ జరుగుతుందని,ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాటాలను రూపొందించడం జరుగుతుందని వారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి వర్గ సభ్యులు ఎం కృష్ణయ్య మాజీ సర్పంచ్ మండల నాయకులు ఆర్ మౌలాలి మాజీ సర్పంచ్, నాయకులు ముత్యాలు, రాముడు, వి కృష్ణయ్య, నాగరాజు, తిరుపతయ్య,రంగస్వామి, ఆంజనేయులు, శేఖర్, రవి, ఆంజనేయులు గౌడ్, జంపన్న, రాజు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

సిపిఎం జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని కరపత్రాలు పంచుతున్న కార్యర్తలు

నిరుద్యోగ యువతపై కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి

అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి చిన్న తరహా పరిశ్రమలో ఉపాధి అవకాశాలు

జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జి సరిత తిరుపతయ్య

మున్సిపల్ చైర్మన్ బి.ఎస్.కేశవ్

ఎంఎస్ఎంఈ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న మాజీ చైర్మన్ సరిత, అదనపు కలెక్టర్ నర్సింగరావు, చైర్మన్ కేశవ్

గద్వాల, నవంబరు 4 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి స్థాయిలో దృష్టి సారించిందని, ఈ క్రమంలోనే చిన్నతరహా పరిశ్రమల ఏర్పాటుకు, ప్రైవేటు పరిశ్రమలో ఉపాధి కల్పన కోసం ప్రత్యేక శిబిరాలను ఏర్పాటు చేసి నిరుద్యోగ యువతకు అవగాహన శిక్షణ కార్యక్రమాలను ఏర్పాటు చేసిందని సరిత తిరుపతయ్య పేర్కొన్నారు. సోమవారం గద్వాల పట్టణంలోని అనంత కన్వెన్షన్ హాల్లో నాగర్‌కర్నూల్ పార్లమెంటు సభ్యుడు మల్లురవి ఆదేశానుసారం ఏర్పాటు చేసిన ఉపాధి అవకాశాల ఏర్పాటు అవగాహన, శిక్షణ కార్యక్రమంలో జెడ్పి మాజీ చైర్‌పర్సన్ , కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత, మున్సిపల్ చైర్మన్ బి.ఎస్ కేశవ్‌లు పాల్గొని ప్రసంగించారు. జెడ్పి మాజీ చైర్‌పర్సన్, కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి సరితమ్మ మాట్లాడుతూ ఉన్నత విద్య, సాంకేతిక విద్యలలో ఎంతో ప్రావీణ్యం ఉండి, సరైన ప్రోత్సాహం లేక వెనుకబడిన పోయే నిరుద్యోగ యువతి యువకులకు స్వయం ఉపాధి, చిన్న మధ్యతరహా పరిశ్రమలు ఏర్పాటు చేసుకునేందుకు పలువురు పారిశ్రామిక వేత్తలు సంబంధిత బ్యాంకర్లు సానుకూలంగా ఉన్నారన్నారు. వారు కల్పించే ఈ అవకాశాన్ని యువకులందరూ సద్వినియోగం చేసుకోవాలని సరిత సూచించారు. గద్వాల నియోజకవర్గం నుంచి ఈ కార్యక్రమానికి హాజరైన యువతి యువకులు గ్రామాల్లోని అందరికి అవగాహన కల్పించాలని, తెలంగాణ చిన్న మధ్య తరహా పరిశ్రమల ఏర్పాటులో గద్వాల నియోజకవర్గం ముందుండాలని మున్సిపల్ చైర్మన్ బి.ఎస్.కేశవ్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్ఎంఈ కో ఆర్డినేటర్ మధుసూదన్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు మహ్మద్ ఇసాక్, మధుసూదన్ బాబు, సీనియర్ సిటిజన్ మోహన్ రావు, ఖలీం, గోనుపాడు శ్రీనివాస్ గౌడ్, అల్వాల రాజశేఖర్ రెడ్డి, ఆనంద్ గౌడ్, డిఆర్ శ్రీధర్, శ్రీనివాసులు, జనార్దన్ రెడ్డి, మహేశ్, రంజిత్, మధు, సురేష్, శెట్టి ఆత్మకూరు లక్ష్మణ్, నాగరాజు, మాల మహానాడు శ్రీనివాస్, ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు యువతి యువకులు తదితరులు ఉన్నారు.

దేవరకద్రలో సులభ్‌కాంప్లెక్‌లు లేక అవస్థలు..

- ఏళ్ళు గడచిన తీరనిసమస్య - ఇబ్బందుల పాలవుతున్న ప్రజలు

దేవరకద్ర,నవంబరు 04 ప్రభాతవార్త: దేవరకద్ర నియోజకవర్గ కేంద్రంలో సులభ్‌కాంప్లెక్‌లు లేక ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందుల పాలవుతున్నారు. ఎన్నో ఏళ్ళుగా ఈ సమస్య వేధిస్తున్న పట్టించుకొనే నాథుడే కరువయ్యారు. దీంతో ఏళ్ళు గడచిన ఈ సమస్య తీరడంలేదు. ఎవరికి చెప్పుకోలేని ఈ భాదతో ప్రజలు సతమతమవుతున్నారు. దాదాపు 4 మండలాలకు,30 గ్రామాలకు దేవరకద్ర నియోజకవర్గ కేంద్రం కూడలిగా ఉంది. అంతేగాకుండా తెలంగాణ,కర్ణాటక రాష్ట్రాలకు కలిపే రాయచూర్ అంతరాష్ట్ర రహదారిపై దేవరకద్ర ఉంది. ప్రతి బుధవారం దేవరకద్రలో సంత జరుగుతుంది. సంత రోజు వివిధ ప్రాంతాలనుండి కొన్ని వేలమంది వస్తుంటారు.ప్రతిరోజు వేలమంది ప్రజలు,వ్యాపారస్థులు దేవరకద్రకు వస్తుంటారు. వందలాది వాహనాలు ప్రతిరోజు దేవరకద్ర మీదుగా వెళ్తుంటాయి. అయితే సులభ్‌కాంప్లెక్స్‌లు లేకపోవడంతో సుదూర ప్రాంతాలకు వెళ్ళే ప్రయాణికులతో పాటు ప్రతిరోజు వివిధ పనుల నిమిత్తం దేవరకద్రకు వచ్చే ప్రజలు ఈ విషయంలో పడే అవస్థలు అన్నిఇన్నికావు.

ఆ బాధ వర్ణనాతీతం.. ఎన్నో ఏళ్ళుగా దేవరకద్ర పాత,కొత్త బస్టాండుల వద్ద సులభ్‌కాంప్లెక్స్‌లు ఏర్పాటు చేయాలని ఈ ప్రాంత ప్రజలు,వ్యాపారస్థులు మొరపెట్టుకొంటున్నారు. కాని వీరి మొర ఆలకించే నాథుడేకరువయ్యారు. సులభ్‌కాంప్లెక్స్‌లు లేకపోవడంతో అత్యవసపరిస్థితులలో డబ్బాల మాటుకు,చెట్లమాటుకు వెళ్ళాల్సిన పరిస్థితి దాపురించింది. ఈ విషయంలో మహిళలు పడే వస్థలు వర్ణనాతీతం.ఇలా బయటకు వెళ్లడానికి ఇష్టపడని వారు పనులు వదులు పెట్టుకొని ఇంటికి వేళ్ళాల్సిందే. కావున స్థానిక పాత,కొత్త బస్టాండుల వద్ద సులభ్‌కాంప్లెక్స్‌లు ఏర్పాటు చేయాల్సిన ఆవశ్యకత ఎంతైన ఉంది. ఈ విషయంలో ప్రజాప్రతినిధులు వెంటనే స్పందించి తగు చర్యలు తీసుకోవాలని ఈ ప్రాంత ప్రజలు ముక్తకంఠంతో కోరుతున్నారు.

తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలి

వరి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి.. రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలి

సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ వనపర్తి జిల్లా కార్యదర్శి, హనుమంతు డిమాండ్

అమరచింత నవంబరు 04 ప్రభాతవార్త : అకాల వర్షాల కారణంగా తడిసిన వరి ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి, హనుమంతు సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ అమరచింత మండల కార్యదర్శి,కే రాజన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం అమరచింత మండల కేంద్రంలోని మార్క్స్ భవనంలో ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ,కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో రైతులకు మద్దతు ధరతో పాటు 500 బోనాసిస్తామని హామీ ఇచ్చిన రైతులు పండించిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడం వల్ల రైతులు దళారులకు తక్కువ ధరకు అమ్ముతున్నారని వారన్నారు. ఇప్పటికైనా మఖ్తల్ ఎమ్మెల్యే, అమరచింత ఆత్మకూర్ ఉమ్మడి మండలాలలో వెంటనే వరి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుకు కృషి చేయాలని వారు డిమాండ్ చేశారు. అలాగే పత్తి రైతులకు కొనుగోలు కేంద్రాలు లేక పక్క రాష్ట్రాలకు దళారులకు తక్కువ ధరలకు పత్తి రైతులు అమ్ముకుంటున్నారని అధికారులు వెంటనే పత్తి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఎలాంటి షరతులు లేకుండా 2 లక్షల రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చిన రైతులకు రుణమాఫీ రాకపోవడం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వెంటనే రాష్ట్ర ప్రభుత్వం రెండు లక్షల రుణమాఫీని ఏకధాటిగా చేయాలని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అమరచింత ఆత్మకూర్ ఉమ్మడి మండలాలలో వరిధాన్య కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోతే సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఆధ్వర్యంలో పోరాటాలకు సిద్ధమవుతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సామేలు రామచందర్ జి జిలాని తదితరులు పాల్గొన్నారు.

అమరచింత మార్క్స్ భవనంలో మాట్లాడుతున్న సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి హనుమంతు

తెలంగాణ రాష్ట్రంలో టూరిజం అభివృద్ధి లక్ష్యంగా

ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యేల అనిరుధ్ లండన్ విదేశీ పర్యటన

గద్వాల, నవంబరు 4 ప్రభాతవార్త: పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు నేతృత్వంలో ఉమ్మడి పాలమూరు జిల్లా ఎమ్మెల్యేల బృందం ఆదివారం లండన్ పర్యటనకు బయలుదేరి వెళ్లారు. ఈ నెల 5,6,7 తేదీల్లో లండన్‌లో జరగనున్న వరల్డ్ ట్రావెల్ మార్కెట్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొంటారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ అధికారిక పర్యటనలో భాగంగా టూరిజం శాఖ నేతృత్వంలో ఈనెల 5,6,7 తేదీల్లో లండన్‌లో జరగనున్న వరల్డ్ ట్రావెల్ మార్కెట్లో తెలంగాణ ప్రభుత్వం తరపున పాల్గొనేందుకు ఎక్సైజ్ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు నేతృత్వంలో గద్వాల ఎమ్మెల్యే కృష్ణామోహన్ రెడ్డి, జడ్చర్ల శాసనసభ్యులు జానంపల్లి అనిరుద్‌రెడ్డి, నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే రాజేశ్వర్‌రెడ్డి, కల్వకుర్తి ఎమ్మెల్యే నారాయణ్‌రెడ్డి, అచ్చంపేట ఎమ్మెల్యే వంశీ కృష్ణలతో పాటు ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన పలువురు ఎమ్మెల్యేలు, టూరిజం శాఖ అధికారులతో కలిసి లండన్ పర్యటనకు బయలుదేరడం జరిగింది. తెలంగాణ టూరిజాన్ని ప్రమోట్ చేయడం, పర్యాటక రంగంలో పెట్టుబడులే లక్ష్యంగా వారి యుకే పర్యటన సాగనుంది. ప్రపంచ పర్యాటకులకు తెలంగాణ చరిత్ర, వారసత్వ సంపద తెలిసేలా పర్యాటక శాఖ అక్కడ ఓ స్టాల్ ని ఏర్పాటు చేయనుంది. ఈ టూరిజం ఎక్స్‌పోలో సుమారు 100 పైగా విదేశీ ప్రతినిధులు పాల్గొంటారన్నారు.

విదేశీ పర్యటనకు వెళ్లిన పాలమూరు జిల్లా ఎమ్మెల్యేలు

ఘనంగా బొడ్రాయి ప్రతిష్టాపన వార్షికోత్సవ మహా పూజలు

అమరచింత నవంబరు 04 ప్రభాతవార్త : అమరచింత మున్సిపల్ కేంద్రంలోని గత నవంబర్ నెలలో నాభి శిల బొడ్రాయి ప్రతిష్టాపన ఘనంగా నిర్వహించారు. బొడ్రాయి ప్రతిష్టాపన మహోత్సవ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం అమరచింత మున్సిపల్ కేంద్రంలోని నాభి శిల బొడ్రాయి శివ చౌడేశ్వరి ఆలయంలో వేద పండితులచే అంగరంగ వైభవంగా హోమం అభిషేకాలు ఘనంగా నిర్వహించారు. అలాగే అమరచింత పట్టణంలోని ఆయ వార్డుల లో ప్రతిష్టించిన బొడ్రాయి దగ్గర భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి అభిషేకాలు నిర్వహించి నైవేద్యం భక్తులు సమర్పించారు. అలాగే శివ చౌడేశ్వరి ఆలయం, బీసీ కాలనీలో బొడ్రాయి దగ్గర అమరచింత పట్టణానికి చెందిన ప్రముఖ చేనేత వ్యాపారస్తులు మహంకాళి శ్రీనివాసులు భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అమరచింత మున్సిపల్ చైర్ పర్సన్ మంగమ్మ నాగభూషణం గౌడ్, బొడ్రాయి ప్రతిష్టాపన మహోత్సవ కమిటీ నిర్వాహకులు తాటికొండ రమేష్ ,ఏకే వెంకటేశ్వర్ రెడ్డి, జాలి నరసింహులు, కొంగరి కృష్ణమూర్తి ,క్యామ శ్రీనివాసులు ,మేడం కృష్ణయ్య, తోకలి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

అమరచింతలో బొడ్రాయి దగ్గర ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న భక్తులు

సమస్యలు సామరస్యంగా పరిష్కరించుకోవాలి డిఎస్పి సూచన

ఆత్మకూరు నవంబరు 04 ప్రభాతవార్త : గ్రామాలలో నెలకొన్న సమస్యలను సామరస్యంగా పరిష్కరించుకోవాలని వనపర్తి డిఎస్పి వెంకటేశ్వరరావు కచ్చి దారులకు సూచించారు. ఆత్మకూరు పట్టణంలోని రామకృష్ణ కాలనీలో ఇరువర్గాల మధ్య గత కొన్ని నెలలుగా కొనసాగుతున్న స్థల వివవాదంపై సోమవారం రోజు డిఎస్పి ఆధ్వర్యంలో విచారణ నిర్వహించారు. అనంతరం పోలీస్ స్టేషన్ లో ఖచ్చిదారులను పిలిపించి ఆయన పలు సూచనలు చేశారు. తలవివాదానికి సంబంధించి ఇరు వర్గాల వారి డాక్యుమెంట్లను పరిశీలించిన అనంతరం వారం రోజుల్లోగా సమస్యను పరిష్కరించుకోవాలని లేనిపక్షంలో చట్ట పరమైన చర్యలు తీసుకొని రెవెన్యూ అధికారులకు గాని మున్సిపల్ అధికారులకు కానీ తమ డిపార్ట్‌మెంట్ నుండి లేఖ రాయునట్లుగా ఆయన వెల్లడించారు. వారం లోపుగా సమస్యను పరిష్కరించుకొని సామరస్యంగా కలిసిమెలిసి నడుచుకోవాలని ఆయన కచ్చిదారులకు సూచించడంతో ఇరువర్గాల వారు అందుకు అనుగుణంగా అంగీకరించడంతో డిఎస్పి వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు సిఐ శివకుమార్ ఎస్సై నరేందర్ కౌన్సిలర్ రామకృష్ణ, బీజేపీ నాయకులు వెంకట్ రాములు తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు పోలీస్ స్టేషన్‌లో ఇరువర్గాల వారికి నచ్చచెబుతున్న డిఎస్పి వెంకటేశ్వర్లు

బస్వాపూర్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు

దేవరకద్ర,నవంబరు 04 ప్రభాతవార్త: దేవరకద్ర మండలం బస్వాపూర్‌లో సోమవారం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారం భించారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్, యంపీడిఓ, వ్యవసా యాదికారి, ఏపియంలతో పాటు గ్రామస్థులు పాల్గొన్నారు.

రామ్మోహన్‌ను అభినందించిన జడ్పి మాజీ చైర్మన్, మున్సిపల్ చైర్మన్

రామ్మోహన్‌ను అభినందించిన జడ్పి మాజీ చైర్మన్ సరిత, మున్సిపల్ చైర్మన్ కేశవ్‌లు

గద్వాల, నవంబరు 4 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర రైస్ మిల్ అసోసియేషన్ జాయింట్ సెక్రెటరీగా రామ్మోహన్ శెట్టి ఎన్నికైన సందర్భంగా జెడ్పి మాజీ చైర్‌పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత, మున్సిపల్ చైర్మన్ బిఎస్ కేశవులు పార్టీ కార్యాలయంలో సోమవారం సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ నాయకులు పులిపాటి వెంకటేశ్, భాస్కర్ యాదవ్, మాల మహానాడు శ్రీనివాస్, జమ్మిచేడ్ సురేష్ ఆయా మండల నాయకులు రాజశేఖర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

రూ.1889 ధర పలికిన హంస

దేవరకద్ర,నవంబరు 04 ప్రభాతవార్త: దేవరకద్ర వ్యవసాయ మార్కెట్ యార్డుకు సోమవారం రైతులు 34 కింటాళ్ళ హంస ధాన్యాన్ని విక్రయానికి తీసుకవచ్చారు.వీటికి అత్యధికంగా కింటాల్‌కు రూ.1889 ధర పలికింది.అతి తక్కువగా రూ.1881 ధర పలికింది.అలాగే 3052 కింటాళ్ళ ఆర్ఎన్ఆర్ ధాన్యాన్ని రైతులు విక్రయానికి తీసుకవచ్చారు.వీటికి అత్యధికంగా కింటాల్ ధాన్యానికి రూ.2172 ధర పలికింది.అలాగే అతి తక్కువగా రూ.1846 ధర పలికింది.6 కింటాళ్ళ ఆముదాలను రైతులు విక్రయానికి తీసుకవచ్చారు.వీటికి అత్యధికంగా కింటాల్‌కు రూ.5839 ధర పలికింది.అలాగే అతితక్కువగా రూ.5819 ధర పలికినట్లు మార్కెట్ అధికారులు తెలిపారు.

దేవస్థానంలో అన్నప్రసాద వితవిరణ

అన్నప్రసాద వితవిరణ చేస్తున్న భక్తులు

దేవరకద్ర,నవంబరు 04 ప్రభాతవార్త: దేవరకద్రలోని శ్రీ ఈశ్వర వీరప్పయ్య స్వామి దేవస్థానంలో సోమవారం భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు.ప్రతి సోమవారం భక్తులకు దేవస్థానంలో అన్నప్రసాద వితవిరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తారు.అందులో భాగంగానే దేవరకద్రకు చెందిన వైద్యులు సత్యశీలారెడ్డి,విజయేందర్‌రెడ్డి సోదరులతో పాటు సుధారాణి,అచల్ మరియు నిచల్ కుటుంబసభ్యులు అధ్వర్యంలో ఈ అన్నప్రసాద వితవిరణ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పూజారులు,భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి పోటీలలో కొత్తకోట విద్యార్థికి సిల్వర్ మెడల్

కొత్తకోట నవంబరు 04 ప్రభాతవార్త : ఈనెల 2,3 తేదీలలో మహబూబాద్‌లో నిర్వహించిన 68వ స్గఫీ రాష్ట్ర స్థాయి పోటీలు నిర్వహించడ

ఐకేపీ వీఓఎల సమస్యలు పరిష్కరించాలి

వినతి పత్రం అందజేస్తున్న ఐకేపీ వీఓఎలు

వెల్దండ, నవంబరు 04 ప్రభాతవార్త: మండలంలోని వివిధ గ్రామాల మహిళా సమాఖ్య కార్యాలయంలో పని చేస్తున్న వీఓఎల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మండల మహిళా సమాఖ్య కార్యాలయం ముందు వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఎపీఎం రాములుకు వీఓఎలు అందించారు. ఈ సందర్భంగా సంఘ జిల్లా నాయకులు చంద్రశేఖర్ మాట్లాడుతూ గ్రామ స్థాయిలో పనిచేస్తున్న వీఓఎలకు గత ప్రభుత్వం ఇచ్చిన జీవో ప్రకారం సెర్ప్ నుంచి రూ.5వేలు, గ్రామ సంఘం నుంచి రూ.3వేలు కలిపి మొత్తం 8వేల గౌరవ వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు.గ్రామ సంఘం నుంచి ఇవ్వాల్సిన రూ.3వేలు ఇవ్వకుండా ఇబ్బందులకుగురి చేస్తున్నారని, రూ.3వేలు ఇచ్చిఆదుకోవాలని డిమాండ్ చేశారు. పెండింగ్‌లో స్త్రీ నిధి ఇన్సెంటివ్ గ్రామ సంఘాలకు వెంటనే అందించాలి. 20లక్షల సాధారణ భీమాతో పాటు ఆరోగ్య భీమా సౌకర్యం కల్పించాలన్నారు. వినతి పత్రం అందించిన వారిలో వీఓఎలు మణిపాల్, వసంత, జహేదా, జ్యోతి, సత్యవతి, సునిత, లక్ష్మి, ధన్‌సింగ్ తదితరులు ఉన్నారు.

స్వంత ఖర్చులతో కంపచెట్ల తొలగింపు

కంపచెట్లను తొలగిస్తున్న దృశ్యం

వెల్దండ, నవంబరు 04 ప్రభాతవార్త: మండల పరిధిలోని కుప్పగండ్ల-పెద్దాపూర్ బీటీ రహదారిపై ఉన్న కంపచెట్లను సింగిల్‌విండో డైరెక్టర్ మొక్తాల శేఖర్ తన స్వంత డబ్బులతో సోమవారం జేసీబీ సహాయంతో తొలగించారు. ఈసందర్భంగా శేఖర్ మాట్లాడుతూ రోడ్డుకు ఇరువైపులా కంపచెట్లు వేపుగా పెరగడంతో రోడ్డుపై ప్రయాణించే ప్రయాణికులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రయాణీకుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని కంపచెట్ల తొలగింపు కార్యక్రమాన్ని చేపట్టినట్లు శేఖర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో దశరథం, శ్రీనివాస్‌యాదవ్, లక్ష్మయ్య, మల్లేష్, చంద్రయ్య, ఆంజనేయులు తదితరులు ఉన్నారు.

విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని వినతి

వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

వెల్దండ, నవంబరు 04 ప్రభాతవార్త: మండల కేంద్రంలో గల గిరిజన బాలికల కళాశాల సమస్యలతో పాటు బీసీ వసతి గృహ సమస్యలను పరిష్కరించాలని సోమవారం ప్రజావాణిలో తహసీల్దార్ కార్తీక్ కుమార్‌కు పీడీఎస్‌యూ రాష్ట్ర నాయకులు సంతోష్ ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి వినతి పత్రం అందించారు.ఈ సందర్భంగా విద్యార్థి నాయకులు సంతోష్ మాట్లాడుతూ గిరిజన బాలికల వసతి గృహం, ప్రభుత్వ జూనియర్ కళాశాల చుట్టు ప్రహరిగోడ నిర్మాణం, బీసీ వసతి గృహానికి మరమ్మత్తులు చేయించి చిన్న చిన్న సమస్యలను పరిష్కరించాలని వినతిలో కోరారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో పీడీఎస్‌యూ నాయకులు మల్లేష్,చింటూ, విద్యార్థులు స్పందన, శైలజ, కీర్తి తదితరులు ఉన్నారు.

బిజెపి ఆధ్వర్యంలో ఎస్సైకి సన్మానం

లింగాల,నవంబరు 04 ప్రభాతవార్త: ఇటీవల బాధ్యతలు చేపట్టిన ఎస్సై నాగరాజుకు పోలీస్ స్టేషన్‌లో బిజెపి మండల అధ్యక్షులు సలేశ్వరం ఆధ్వ ర్యంలో సోమవారం శాలువాతో సత్క రించారు. ఈ సందర్భంగా ఎస్సై నాగ రాజు మాట్లాడుతూ మండలంలోని ప్రతి ఒక్కరూ శాంతి భద్రతల విష యంలో పోలీస్ వారికి సహకరించాలని కోరారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకున్న పోలీస్ వారికి సమాచారం అందించాలన్నారు. ప్రతి ఒక్కరూ చట్టాన్ని గౌరవించాలన్నారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు విష్ణుచారి, మహేష్ పాల్గొన్నారు.

ఉస్మానియా యూనివర్సిటీ వైస్ ఛాన్స్‌లర్‌ను కలిసిన డా.ప్రేమ్‌కుమార్

ఇటిక్యాల,నవంబరు 04 ప్రభాతవార్త: ఉస్మానియా యూనివర్సిటీకి కొత్తగా నియమించబడిన వైస్ ఛాన్స్‌లర్ కుమార్ ములుగమ్‌ను మర్యాద పూర్వ కంగా సోమవారం ఆయన కార్యా లయంలో మండల పరిధిలోని యాక్తా పురం గ్రామానికి చెందిన తెలంగాణ రీసెర్చ్ స్కాలర్స్ ప్రెసిడెంట్ డా. ప్రేమ్‌కుమార్ కలిసి పూలబొకే అందించి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే వైస్ ఛాన్స్‌లర్ ఓఎస్డీ ప్రొఫెసర్ జితేందర్‌నాయక్‌ను కూడా కలసి పూలబొకే అందించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఉస్మానియా యూనివర్సిటీ ప్రగతి పథం లో ముందుకు తీసుకుపోవాలని కోరారు. అలాగే ఆక్రమణకు గురైన ఉస్మానియాయూనివర్సిటీ భూములను కాపాడాలనిఅసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులు మంజూరు చేయాలని యూనివర్సిటీలో బ్యాక్‌లాగ్ పోస్టులు భర్తీ చేయాలని వైస్ ఛాన్స్‌లర్ దృష్టికి తీసుకుపోయినట్లు ఆయన తెలిపారు. యూనివర్సిటీ అభివృద్ధికి పాటుపడాలని యూనివర్సిటీలో పని చేస్తున్న కాంట్రాక్టు అధ్యాపకుల సమస్యలను పరిష్కరించాలని అలాగే ఔట్ సోర్సింగ్ వర్కర్లకు జీతాలు పెంచాలని, పార్ట్ టైం టీచర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలని వైస్ ఛాన్స్‌లర్‌ను ఈ సందర్భంగా కోరినట్లు తెలంగాణ రీసెర్చ్ ప్రెసిడెంట్ డా. ప్రేమ్‌కుమార్ వివరించారు.

పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలి

కొత్తకోట నవంబరు 04 ప్రభాతవార్త: గ్రామపంచాయతీలో పెండింగ్ లో ఉన్న బిల్లులను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని సర్పంచులసంఘం మాజీ అధ్యక్షులు ఆకుల శ్రీనివాసులు డిమాండ్ చేశారు. సోమవారం గ్రామ పంచాయతీ, ఇతరాత్ర పెండింగ్ బిల్లుల కోసం హైదరాబాద్ సెక్రటేరియట్ ముట్టడికి పిలుపునివ్వడంతో వివిధ గ్రామాల మాజీ సర్పంచులను ముందస్తుగా పోలీసులు అరెస్ట్ చేసి కొత్తకోట పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా ఆకుల శ్రీను మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం కావస్తున్నా ఇంతవరకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఏ ఒక్క గ్రామ పంచాయతీకి పది పైసల పని జరగక గ్రామాలలో అభివృద్ధి కుంటుపడింది. గ్రామ అభివృద్ధిపై స్పందించకుండా ఆరు గ్యారంటీలతో ప్రజలను మోసం చేసి గ్రామాలలో ఉండే కాంగ్రెస్ పార్టీ నాయకులు దేవరకద్ర ఎమ్మెల్యే నియోజకవర్గ ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేస్తూ కనువిప్పు కలిగేలా రేపు జరగబోయే స్థానిక ఎన్నికలకు ప్రజలు సిద్ధంగా ఉండి కాంగ్రెస్ పార్టీకి గుణపాఠం చెప్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆమడబాకుల మాజీ సర్పంచ్ బుచ్చన్న, పెద్దతాండ లక్ష్మణ్ నాయక్, అప్పరాల శంకర్, మిరాశిపల్లి కృష్ణ,నాంచారం పేట తాండ గోపాల్,కనిమేట పరమేష్, విలియంకొండ బాలు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

సిఎంఆర్ఎఫ్ చెక్కుల అందజేత

పాన్‌గల్ నవంబరు 04 ప్రభాతవార్త: మండల పరిధిలోని బండ పల్లి గ్రామానికి చెందిన ముగ్గురు లబ్ధిదారులకు కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు రామ్మూర్తి నాయుడుముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన చెక్కులను అందజేశారు. ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు మంజూరుకు కృషి చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి, జిల్లా అధ్యక్షుడు రాజేంద్ర ప్రసాద్‌లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. గ్రామానికి చెందిన లబ్ధిదారులు కోమారి నాగన్న 9000 వేల రూపాయల,జవాయిపల్లిపరసింహ41,000వేల రూపాయలు, బుసిరెడ్డిపల్లి సుజాతకు 18వేల రూపాయలు సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలోనే ఇందిరమ్మ ఇండ్లను మంజూరుకు కృషి చేస్తామని సొంత స్థలం ఉన్నవారికి మొదటి ప్రాధాన్యత ఉంటుందని అన్నారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ప్రజా పాలన నడుస్తుందని,ప్రభుత్వంఇచ్చిన హామీలను త్వరలోనే నెరవేర్చడం ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మేస్త్రి నరసయ్య, మేస్త్రిఆంజనేయుడు, పెద్ద,వెంకటస్వామి,సీతమ్మ,రాజబాబు, రామకృష్ణ, కుమార్, రాముడు, లక్ష్మయ్య,నాగేశ్వర్, బాలమసి, బాలకృష్ణయ్య, మన్నెయ్య, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు సీఎం ఆర్ఎఫ్ చెక్కును అందజేయడం జరిగింది.

లబ్ధిదారులకు డబుల్ బెడ్‌రూం ఇండ్లు ఇవ్వరా..?

తహసీల్దార్ కార్యాలయం ఎదుట డబుల్ బెడ్‌రూం ఇండ్ల లబ్ధిదారుల నిరసన

కల్వకుర్తి, నవంబరు 04 ప్రభాతవార్త: డబుల్ బెడ్‌రూం ఇండ్ల లబ్ధిదారులను గుర్తించి 18 నెలలు గడుస్తున్న ఇంకా డబుల్ బెడ్‌రూం కేటాయించడం అన్యాయమని కల్వకుర్తి డబుల్ బెడ్ రూం లబ్ధిదారులు తహసీల్దార్ కార్యాలయం ముందు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు ఆంజనేయులు, ఉపాధ్యక్షులు నరసింహలు మాట్లాడుతూ లక్కీ డిప్ ద్వారా ఇండ్లు కేటాయించి 18 నెలలు దాటిందన్నారు. గత సంవత్సరం మే 5న లబ్ధిదారులను ఎంపిక చేసినప్పటికి విద్యుత్, వాటర్ పనులు పెండింగ్ ఉండటం వలన నేటి వరకు ఇండ్ల పట్టాలు కానీ ఇండ్లు కానీ లబ్ధిదారులకు ఇవ్వలేదన్నారు. 4 సంవత్సరాల క్రితం ఇండ్లు పూర్తైనప్పటికి నిరుపయోగంగా ఉండటం వల్ల ఎవ్వరికి ఉపయోగపడకుండా వృథాగా పడి ఉన్నాయన్నారు. ఎమ్మెల్యే చొరవతో ఈ మధ్య కాలంలో విద్యుత్, వాటర్ కనెక్షన్ పనులు పూర్తై దసరా, దీపావళికో ఇండ్లు ఇస్తారని ఆశగా ఎదురు చూస్తున్న లబ్ధిదారులకు నెలల తరబడి అతి కష్టం మీద ఇంటి కిరాయిలు కట్టలేక ఇబ్బంది పడుతున్నారన్నారు. ఇప్పటికైన తమకు కేటాయించిన ఇంటి పట్టాలు ఇస్తే విద్యుత్ మీటర్లకు ధరఖాస్తు చేసుకోవడంతో చిన్న చిన్న పనులు పూర్తి చేసుకొని ఇండ్లలోకి వెళ్తమని, 240 మంది లబ్దిదారులు తహసీల్దార్ కార్యాలయానికి చేరుకొని మాకు ఇంటి పట్టాలు ఇస్తేనే ఇక్కడి నుంచి వెళ్తామని పేర్కొంటూ తహసీల్దార్‌కు వినతి పత్రం అందించారు. తహసీల్దార్ స్పందించి లబ్దిదారులకు వారం రోజుల లోపు ఇండ్ల పట్టాలిస్తామని హామీ ఇవ్వడంతో ధర్నా విరమించారు. కార్యక్రమంలో లబ్దిదారులు తస్లీమ్ బేగం, జూలేకబేగం, పార్వతమ్మ, కృష్ణవేణి, భాగ్యలక్ష్మి, జయమ్మ, తదితరులు ఉన్నారు.

నిర్బంధాలతో సర్పంచ్‌లను ఆపలేరు

మాజీ సర్పంచ్‌ల సమస్యలు పరిష్కరించాలి : మాజీ సర్పంచ్‌లు

మాట్లాడుతున్న మాజీ సర్పంచ్‌లు

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, నవంబరు 04 ప్రభాతవార్త: రాష్ట్ర వ్యాప్తంగా గత రెండు సంవత్సరాల నుంచి మాజీ సర్పంచ్‌లకు రావాల్సిన పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని నాగర్‌కర్నూల్ మండల సర్పంచ్‌లు డిమాండ్ చేశారు. సోమవారం రాష్ట్ర సర్పంచ్‌ల పిలుపుమేరకు హైదరాబాద్‌లోని సెక్రటేరియట్ ముట్టడి కార్యక్రమానికి బయలుదేరుతున్న మాజీ సర్పంచ్‌లను పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేసి నాగర్‌కర్నూల్ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్‌లు మాట్లాడుతూ 15వ ఫైనాన్స్ ద్వారా రావాల్సి బిల్లులు ఆలస్యమవుతుందన్నారు. గ్రామ అభివృద్ధి కోసం అప్పులు తీసుకొని వచ్చి పల్లె ప్రకృతి వనాలు, రైతు వేదికలు గత ప్రభుత్వం నిర్దేశించిన సమయం లోపల పనులను పూర్తి చేయడం జరిగిందన్నారు. ఇప్పటికే కొంత మంది సర్పంచ్‌లు తీసుకొచ్చిన అప్పులు రెండింతలై మిత్తి మీద మిత్తి పెరగడంతో ఆ డబ్బులు కట్టేలేక ఆత్మహత్యలు చేసుకుంటున్న సంఘటనలు కూడా ఎన్నో వెలుగులోకి వచ్చాయన్నారు. మాజీ సర్పంచ్‌లకు రావాల్సిన పెండింగ్ బిల్లులు ఇచ్చిన తర్వాతనే రాష్ట్ర ప్రభుత్వం సర్పంచ్ ఎన్నికలు నిర్వహించాలనే డిమాండ్‌తోనే సెక్రటేరియట్‌ను ముట్టడించాలని ప్రయత్నించగా పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేశారన్నారు.ఇలాంటి నిర్బంధాలతో ఆపలేరని,మాజీ సర్పంచ్‌లకు రావాల్సిన పెండింగ్‌బిల్లులు చెల్లించాలని వారు కోరారు. కార్యక్రమంలో నాగర్‌కర్నూల్ మండల మాజీ సర్పంచ్‌లు రజిత మన్యపురెడ్డి, సుధాకర్‌రెడ్డి, నిరంజన్, నిర్మల, శివుడు,రాము, శేఖర్,వసుమతి, రామకృష్ణ తదితరులు ఉన్నారు.

కుటుంబ సర్వేను పకడ్బందీగా నిర్వహించండి

■ జిల్లా అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్

భూత్పూర్‌లో ఎన్యుమరేటర్లు,సూపర్‌వైజర్లు,మండల అధికారులకు సూచనలిస్తున్న జిల్లా అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్

భూత్పూర్,నవంబరు 4,ప్రభాతవార్త: నవంబర్ ఆరో తేది నుంచి జిల్లాలో చేపట్టనున్న కుటుంబ సమగ్ర సర్వేను పకడ్బంధీగా నిర్వహించాలని ఎన్యుమరేటర్లు,సూపర్‌వైజర్లకు జిల్లా అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ సూచించారు.సోమవారం భూత్పూర్ పట్టణ మున్సిపాలిటీ ఆధ్వర్యంలో స్థానిక ఐటిఐ కళాశాలలో ఎన్యు మరేటర్లు,సూపర్‌వైజర్లకు నిర్వహిస్తున్న శిక్షణా తరగతుల కార్యక్రమాన్ని అదనపు కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వేలో ఎలాంటి తప్పులకు తావివ్వకుండా కుటుంబ వివరాలను సేకరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల స్పెషలాఫీర్ వేణుగోపాల్,తహశిల్దార్ రహమాన్, ఎంపీడీఓ ప్రభాకర్,ఏంపీఓ శ్రీదేవి,మున్సిపల్ మేనేజర్ శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

చదువుతో పాటు విద్యార్థులకు క్రీడలు ముఖ్యం

◆ అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు ◆ కబడ్డీ పోటీలను ప్రారంభించిన అలంపూర్ ఎమ్మెల్యే

క్రీడా పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే విజయుడు

ఇటిక్యాల,నవంబరు 04 ప్రభాతవార్త: విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు ముఖ్యమని క్రీడల్లో జాతీయ స్థాయిలో విద్యార్థినీ, విద్యార్థులు రాణించాలని అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు సూచించారు. సోమవారం 68వ జోనల్ కబడ్డి పోటీల ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు హాజరై ఉండవల్లి మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో 68వ కబడ్డి జోనల్ క్రీడల పోటీలను ప్రారంభించారు. 68వ ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా జోనల్ కబడ్డి క్రీడలు మహబూబ్‌నగర్ వనపర్తి టీమ్‌లకు టాస్ వేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను ఉపాధ్యాయులు సన్మానించారు.ఈ సందర్భంగా విజయుడు మాట్లాడుతూ కబడ్డి క్రీడాకారులు గెలుపోటములను సమానంగా స్వీకరించాలని విద్యార్థినీ, విద్యార్థులకు చూపించారు.కార్యక్రమంలోబిఆర్ఎస్ పార్టీ నాయకులు, ఉపాధ్యాయులు, పీఈటీలు, విద్యార్థులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

కుటుంబ సర్వే పై ఉపాధ్యాయులకు అవగాహన సదస్సు


అవగాహన సదస్సులో పాల్గొన్న ఉపాధ్యాయులు, అధికారులు

పెబ్బేరు నవంబరు 04 ప్రభాతవార్త: పెబ్బేరు మండలం కంచిరావుపల్లి గ్రామంలో రైతు వేదికలో సమగ్ర కుటుంబ సర్వేపై ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రవీందర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సామాజిక, ఆర్థిక, విద్య,ఉపాధి,రాజకీయ, కుల సర్వే అన్నిటిని కలిపి సామాగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కుటుంబ వివరాలు సేకరిస్తామని కుటుంబ యజమాని,సభ్యుల వ్యక్తిగత వివరాలు ఇంట్లో ఎంతమంది ఉంటే అంత మంది వి ఆధార్ కార్డులు, ఓటర్ కార్డు,బ్యాంక్ అకౌంట్,పొలాల పాసుబుక్, అన్నిటిని వివరంగా వెల్లడించాలని సర్వే అధికారులకు సహకరించాలని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమం ఆరో తేదీ నుంచి మొదలవుతుందని సర్వేల మొత్తం 56 అంశాలు ఉంటాయని వీటన్నిని పూజించాలని దీనికి పూర్తి వివరాలు కుటుంబ సభ్యులు తెలియజేసి సహకరించాలని తెలియజేశారు.కార్యక్రమంలో డిఆర్డిఓ నాగేంద్ర, ఎంపీడీఓ రవీందర్, ఎమ్మార్వో లక్ష్మి, ఎంఈఓ జయరాములు,మున్సిపల్ ఇంజనీర్ గణేష్,ఎంపీఓ రోజా, వ్యవసాయ అధికారి షేక్ మున్న,తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ బిల్లులు అడిగితే అరెస్టులా...

◆ మాజీ సర్పంచ్‌ల బాధలు వర్ణణాతీతం ◆ రాష్ట్ర సర్పంచ్‌ల సంఘం ప్రధాన కార్యదర్శి ప్రణీల్ చందర్

జడ్చర్ల పోలీస్ స్టేషన్ వద్ద ప్రణీల్ చందర్, మాజీ సర్పంచ్‌లు

జడ్చర్ల,నవంబరు 04 ప్రభాతవార్త: తెలంగాణ వ్యాప్తంగా గ్రామ పంచాయతీలలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేసి అప్పుల పాలైన మాజీ సర్పంచ్‌ల బాధలు వర్ణనాతీతమని సర్పంచ్‌ల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రణీల్ చందర్ అన్నారు. హైదరాబాద్‌కు తరలుతున్న రాష్ట్ర సర్పంచ్‌ల సంఘం ప్రధాన కార్యదర్శి, జిల్లా అధ్యక్షుడు ప్రణీల్‌చందర్, జడ్చర్ల మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు సుందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి రవిందర్‌రెడ్డి, ఉపాధ్యక్షులు ప్రభాకర్‌రెడ్డి, శ్రీనివాస్ యాదవ్, రాజేశ్వర్‌రెడ్డిలను అరెస్టు చేసి జడ్చర్ల పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా ప్రణీల్ చందర్ మాట్లాడుతూ గ్రామాలలో అనేక అభివృద్ధి పనులు చేసి దేశంలోనే ఆదర్శవంతమైన గ్రామ పంచాయతీలుగా తీర్చిదిద్దిన సర్పంచ్‌ల పెండింగ్ బిల్లులు చెల్లించాలని ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే, రాష్ట్ర వ్యాప్తంగా మాజీ సర్పంచ్‌ల అక్రమ అరెస్టులు, గృహ నిర్బంధాలు చేయడం హేయమైన చర్యని అన్నారు. పెండింగ్ బిల్లులు ఇవ్వాలని ఏడాది కాలంగా అడిగినా ఇవ్వకపోవడం సిగ్గుచేటని రాష్ట్ర వ్యాప్తంగా ఆయా గ్రామాలలో సర్పంచ్‌లు చేసిన అభివృద్ధి పనులకు సంబంధించిన రూ. 15 వందలకోట్లు వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సర్పంచ్‌ల కుటుంబాలు రోడ్డున పడేదాకా ప్రభుత్వం స్పందించదా అని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు సర్పంచ్‌ల పెండింగ్ బిల్లులసాధనకై చలో హైదరాబాద్ ప్రత్యేక సమావేశానికి పిలుపునిచ్చిన రాష్ట్ర సర్పంచ్‌ల సంఘం నేతలను, ఆయా సర్పంచ్‌లను ఎక్కడికక్కడ అరెస్టు చేసి నిర్బంధించినట్లు తెలిపారు. అరెస్టు చేసిన సర్పంచ్‌లను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.సర్పంచ్‌ల పెండింగ్‌బిల్లులను వెంటనే విడుదల చేసి ఆతర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పెండింగ్ బిల్లులు విడుదల చేసేంత వరకు సర్పంచ్‌ల పోరాటం ఆగదని ఆయన తెలిపారు.

పత్తి కొనుగోలు కేంద్రం ప్రారంభం

మక్తల్,నవంబరు 04 ప్రభాతవార్త: మక్తల్ మండలంలోని లింగంపల్లిలో సిసిఐ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పత్తి కొనుగోలు కేంద్రాన్ని సోమవారం మాజీ జడ్పీటిసి జి.లక్ష్మారెడ్డి ప్రారంభించారు. మక్తల్, ఉట్కూర్ మండలాల్లోని రైతులు కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ప్రభుత్వం నిర్దేశించిన మద్దతు ధరను రైతులకు అందజేస్తామని ఆయన తెలిపారు.కార్యక్రమంలో గడ్డంపల్లి హనుమంతు, సూర్యప్రకాష్‌రెడ్డి, బి.గణేష్‌కుమార్, గద్వాల రవి,శివరామ్‌రెడ్డి, లింగంపల్లి సీతారామారావు, వెంకట్రాములు, కె.రాము, డి.అంజి, వడ్డెరాము, ద్యావర్ రాము తదితరులు పాల్గొన్నారు.

కుల సర్వేపై శిక్షణ కార్యక్రమం

మాగనూరు,నవంబరు 04 ప్రభాతవార్త: మండల కేంద్రంలో సోమవారం మండల ప్రజా పరిషత్ కార్యక్రమంలో ఇనామోరేటర్స్, సూపర్‌వైజర్లకు సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ కుల గణన సర్వేపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. మాగనూరు మండలంలో 51 మంది ఇనామోరేటర్స్ 5 మంది సూపర్‌వైజర్లకు ట్రైనింగ్ ఇవ్వడం జరిగింది. నవంబర్ 6వ తేదీ నుండి 18వ తేదీ వరకు సర్వే నిర్వహిస్తారు. ఆ తరువాత 19వ తేదీ నుండి 30వ తేదీ వరకు డాటా ఎంట్రీ చేస్తారు. ట్రైనింగ్ ప్రోగ్రాం టిఓటిస్‌గా తిమ్మన్న, కొల్పూర్ హెచ్ఎం బలరాం మాగనూరు స్కూల్ టీచర్, ఎంఈఓ, ఎంపిడిఓ రహమతుద్దిన్ పాల్గొన్నారు.

ఆత్మకూరు పట్టణ సమస్యలు పరిష్కరించాలి ఏఐవైఎఫ్ వినతి

ఆత్మకూరు నవంబరు04 ప్రభాతవార్త: మున్సిపల్ కేంద్రమైన ఆత్మకూరు పట్టణంలో నెలకొన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని అఖిల భారత యువజన సమాఖ్య ఆధ్వర్యంలో సోమవారం రోజు ఆత్మకూరు మున్సిపల్ అధికారులకు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా కార్యదర్శి కుతుబ్ మాట్లాడుతూ పట్టణంలోని పాత కరెంట్ ఆఫీస్ నుండి పెట్రోల్ బంక్ వరకు వీధిలైట్లు వెలగడం లేదని తద్వారా రాత్రి పూట ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలకు గురై తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన అన్నారు. అంతేకాకుండా రెండు,మూడు వార్డులలో డ్రైనేజీ సమస్య పరిష్కరించక పోవడంతో మురుగనీటి ద్వారా ప్రజలు రోగాల బారినపడుతు న్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పట్టణంలో నెలకొన్న సమస్య తక్షణమే పరిష్కరించాలని లేని పక్షంలో ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో నిరవధిక ఆందోళన కార్యక్రమాలకు పూనుకుంటామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నాయకులు శేఖర్ యాకూబ్ తదితరులతో పాటుగా పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

కులగణనపై బిసిల హర్షం

మాగనూరు,నవంబరు 04 ప్రభాతవార్త: మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఆనంద్‌గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన బిసి కులగణన బిసలంతా హర్షం వ్యక్తం చేస్తున్నారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వం మాజీ సర్పంచ్‌లను ఒత్తిడి చేసి వివిధ గ్రామాలలో వేలకు వేలు లక్షల పని చేయించిన టిఆర్ఎస్ ప్రభుత్వం. నేడు మాజీ సర్పంచ్‌లు వారు చేసిన బిల్లుల కోసం ధర్నా చేస్తే టిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యేలు మాజీ మంత్రులు వాళ్ళకు సపోర్టు చేయడం ఎంత వరకు సమంజసం ఆ రోజులలో మాజీ సర్పంచ్‌లకు బిల్లులు ఇచ్చి ఉంటే ఈనాడు వారికి బాధలు వచ్చేవి కాదు కదా మా కాంగ్రెస్ ప్రభుత్వం మాజీ సర్పంచ్‌లు చేసిన బిల్లులను ఇవ్వడానికి సిద్ధంగా ఉంది. కాంగ్రెస్ ప్రభుత్వం మీద దుమ్మెత్తి పోయడమే తప్ప వేరే పని లేదని మండల అధ్యక్షులు ఆనంద్ గౌడ్ విలేఖరుల సమావేశంలో తెలిపారు.

జిల్లా ధర్మగ్రహ దీక్ష జయప్రదం చేయండి

ఉట్కూర్,నవంబరు04 ప్రభాతవార్త: తపస్ మండల అధ్యక్షుడు నరసింహ మాట్లాడుతూ నవంబర్ 5 నారాయణపేట ఉపాధ్యాయ సమస్యల సాధన కోసం నారాయణపేట జిల్లా కేంద్రంలోని వివేకానంద పార్కు వద్ద జరిగే జిల్లా ధర్మాగ్రహ దీక్షలో అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని తపస్ జిల్లా గౌరవ అధ్యక్షులు మల్లికార్జున్ అధ్యక్షులు షేర్ కృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శి నరసింహ ఒక ప్రకటనలో కోరారు. పెండింగ్ డిఏలు విడుదల చేయాలని, నూతన పీఆర్సీ ప్రకటించాలని, ఉద్యోగుల పాలిటశాపంగా మారిన సిపిఎస్ విధానం రద్దు చేయాలని, 317జిఓతో బాధలు అనుభవిస్తున్న బాధితులకు న్యాయం చేయాలని,పెండింగ్‌లో ఉన్న అన్ని బిల్లులు విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. ఉద్యమాల ద్వారానే సమస్యల సాధన సాధ్యమని వారన్నారు.

జిల్లా స్థాయిలో సత్తా చాటిన మాగనూరు విద్యార్థులు

మాగనూరు,నవంబరు 04 ప్రభాతవార్త : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులు సోమవారం జిల్లాలో జరిగిన అథ్లెటిక్స్ పోటీలలో నిహారిక 9వ తరగతి లాంగ్ జంప్‌లో మొదటిస్థానం

ఫిర్యాదులు సత్వరం పరిష్కరించాలి : జిల్లా కలెక్టర్

మహబూబ్‌నగర్ బ్యూరో,నవంబరు 04 ప్రభాతవార్త : ప్రజావాణి, సీఎం ప్రజావాణి దరఖాస్తులు పెండింగ్‌లో ఉంచకుండా సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమానికి అదనపు కలెక్టర్లు శివేంద్ర ప్రతాప్, మోహన్‌రావులతో కలిసి పాల్గొని ప్రజల నుండి ఆర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాసమస్యల సత్వర పరిష్కారం కోసం ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆ దిశగా జిల్లా అధికారులు వచ్చిన ఆర్జీలను వెంటనే పరిశీలించి సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో 76 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. సమావేశంలో డిఆర్ఓ కెవివి రవికుమార్ పాల్గొన్నారు.

రోడ్లపై ధాన్యం పోయొద్దు : జిల్లా ఎస్పీ డి. జానకి

మహబూబ్‌నగర్ బ్యూరో,నవంబరు 04 ప్రభాతవార్త : రోడ్లపై నూర్పిళ్లు ధాన్యం పోయడం వల్ల చాలా వరకు ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని అలా చేయవద్దని మహబూబ్‌నగర్ ఎస్పీ జానకి ధరావత్ రైతులకు సూచించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ రోడ్లపై ధాన్యం పోయడం వల్ల వాహనదారులు మోటార్ సైకిల్ రాత్రి సమయాలలో అది గమనించిక ప్రమాదం జరిగి చనిపోతున్నారని పేర్కొన్నారు. బావి దగ్గర ఇండ్ల వద్ద లేదా వరి కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం పోయడానికి ఏర్పాటు చేసుకోవాలని, నిర్లక్ష్యంగా రోడ్లపై ధాన్యంపోసి అమాయక ప్రజల ప్రాణాలు పోవడానికి కారణం కావద్దని చెప్పారు. రోడ్లపై ధాన్యం పోసి రాత్రి సమయంలో నల్ల కవర్ కప్పిచుట్టూ రాళ్లు పెట్టడం వల్లఅది గమనించని మోటార్ సైకిల్ వాహనదారులు తగిలి చని పోయిన ఘటనలు ఎన్నో చోటు చేసుకున్నాయని తెలిపారు. రోడ్లపై ధాన్యం పోయవద్దని పోలీస్ అధికారులు సిబ్బంది కూడా రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. ఎవరైనా ధాన్యాన్ని రోడ్లపైనిర్లక్ష్యంగా పోస్తే వారిపైచట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణ గురించి చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్పీ ఒక ప్రకటనలో తెలిపారు.

విధులకు ఆటంకం కలిగిస్తే చర్యలు

లింగాల,నవంబరు 04 ప్రభాతవార్త : విధులకు ఆటంకం కలిగిస్తే ఎంతటి వారైనా సహించేది లేదని ఎస్సై నాగరాజు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ఓపెన్ స్థలంలో మద్యం సేవించి కొంతమంది బెదిరిస్తున్నారని ఎస్సై దృష్టికి రావడంతో పోలీస్ సిబ్బందిని ఓపెన్ స్థలానికి పంపించారు. ఈ సమయంలో మద్యం సేవించి ఉన్న లింగాలకు చెందిన ఎరుకలి వంశీ (25) పోలీసులపై దురుసుగా ప్రవర్తించారని తెలిపారు. మద్యం సేవించడమే కాకుండా విధులకు ఆటంకం కలిగించడంతో అతనిపై కేసు నమోదుచేసి కోర్టులో హాజరు పరచగా కొన్ని రోజుల వరకు జైలు శిక్ష విధించారని ఎస్సై తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై నాగరాజు మాట్లాడుతూ చట్టానికి విరుద్ధంగా ఎవరు వ్యవహరించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలో ఓపెన్ స్థలంలో మద్యం సేవిస్తున్నట్లు సమాచారం తెలిస్తే వారిపై కేసులు నమోదు చేస్తామని తెలిపారు.

పేట జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ)గా పి బెన్‌షాలం బాధ్యతలు

నారాయణపేట టౌన్,నవంబరు 04 ప్రభాతవార్త : జిల్లా అభివృద్ధికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. సోమవారం యాదాద్రి భువనగిరి జిల్లా నుండి బదిలీపై నారాయణ పేట జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ)గా పి. బెన్‌షాలం బాధ్యతలు తీసుకున్న అనంతరం జిల్లా కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పూలబొకే అందజేసి కృతజ్ఞతలు తెలిపారు.

రాష్ట్రస్థాయి తృతీయ బహుమతి పొందిన శాంతినికేతన్ విద్యార్థులు

తెల్కపల్లి,నవంబరు 04 ప్రభాతవార్త: మండల కేంద్రంలోని శాంతినికేతన్ విద్యాలయానికి చెందిన విద్యార్థులు సమగ్ర శిక్షక్, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించినటువంటి కళా ఉత్సవ్ 2004 పోటీలలో సెంటర్ కల్చరల్ రిసోర్స్ అండ్ ట్రెనింగ్ సెంటర్, హైదరాబాద్‌లో ఈనెల 1,2 తేదీలలో నిర్వహించిన పోటీలలో అత్యంత ప్రతిభ కనబర్చి శాంతినికేతన్ విద్యాలయం పదవ తరగతికి చెందిన వినోద్‌కుమార్, భరత్, అజయ్‌గౌడ్, తొమ్మిదవ తరగతికి చెందిన చరణ్‌తేజ్, జస్వంత్‌రెడ్డి పాల్గొని మైమ్ (ముఖాభినయం) విభాగంలో రాష్ట్ర స్థాయిలో తృతీయ స్థానం సాధించినట్లు పాఠశాల కరస్పాండెంట్ సురెందర్‌రావు సోమవారం తెలిపారు. రాష్ట్ర స్థాయిలో తృతీయ స్థానం దక్కించుకున్న విద్యార్థులను కరస్పాండెంట్ సురెందర్‌రావు, ఇంద్రకుమార్, ప్రిన్సిపల్ దీపా సెబస్టియన్, ఉపాధ్యాయులు, మండల ప్రజలు అభినందించారు.

భూత్పూర్‌లో మాజీ సర్పంచుల అరెస్ట్

భూత్పూర్,నవంబరు 4,ప్రభాతవార్త : తమ హయాంలో గ్రామ అభివృద్ధి పనులకు ఖర్చుచేసిన నిధుల్ని వెంటనే విడుదల చేయాలని కోరుతూ సర్పంచుల సంఘం రాష్ట్ర కమిటీ సోమవారం శాంతియుతంగా జరుపతలపెట్టిన చలో హైదరాబాద్‌లో పాల్గొంనేందుకు భూత్పూర్ నుంచి మండల సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షుడు ఆకుల వెంకటయ్య నేతృత్వంలో బయలుదేరిన మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన మాజీ సర్పంచులను భూత్పూర్ పోలీసులు జాతీయ రహదారి కూడలిలో అరెస్ట్ చేసి భూత్పూర్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అనంతరం వ్యక్తిగత పూచీకత్తుపై వారిని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆకుల వెంకటయ్య మాట్లాడుతూ ప్రభుత్వం బిల్లులు చెల్లించనందున తాము అప్పులు చేసి కట్టామని,ఐదేళ్లు గడుస్తున్నా ఇంతవరకు ప్రభుత్వం పెండింగ్ బిల్లులు చెల్లిచడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు.అరెస్టయిన వారిలో మండల రైతుబంధు మాజీఅధ్యక్షుడు మొల్గరనర్సింహులుగౌడ్,మాజీ సర్పంచులు బోలశేఖం (శేరుపల్లి-హెచ్)అంజనేయులు(భట్టుపల్లి),శ్రీనివాసులు(రావులపల్లి),యాదయ్య(కొత్తూరు)తదితరులున్నారు.

గురుకుల పాఠశాలను సందర్శించిన జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి

గద్వాల, నవంబర్ 4, ప్రభాతవార్త: గురుకుల ఎస్సీ బాలుర పాఠశాల, కళాశాలలో సోమవారం జిల్లా సేవాధికార సంస్థ కార్యదర్శి గంట కవితా దేవి సందర్శించారు. కళాశాలలోని వసతులను ఆహార పదర్థలను పరిశీలించారు. విద్యార్థుల యోగ క్షేమాలు తెలుసుకున్నారు. వంట శాలను తనిఖీ చేశారు. పిల్లల యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయులు గురించి అడిగి తెలుసుకున్నారు.భోధన, పాఠశాలలో ఉన్నటువంటి ప్రధాన సమస్యలను వారిని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు బాగా చదివి ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు మంచి పేరును తీసుకు రావాలన్నారు, పిల్లలు తను సేలవుల సమయంలో తమ ఊరిలో పనికీ వెళ్తున్నారా అని అడిగారు. బాల కార్మికులుగా చట్ట పరమైన నేరం అని తేలియజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిఫల్ కె. రాజు, చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫ్స్, కొన్సిల్ వి.రాజేందర్, పాఠశాల ఉపాధ్యాయ బృందం డిల్సా డిఎల్ఎస్ఎ సిబ్బంది పాల్గొన్నారు.

నేత్రాధానం - మహధానం

ఖిల్లాఘణపురం నవంబరు 04 ప్రభాతవార్త : నేత్రదానం మహాదానం అని యువశక్తి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కాగితాల మధు అన్నారు. జల్లాఘణపురం మండల కేంద్రంలోని వెంకటం పల్లి గ్రామానికి చెందిన 30 సంవత్సరాల వయస్సు గల కొండ బాలయ్య సోమవారం ఉదయం పాము కాటుతో మృతి చెందడం జరిగింది. ఆ నేత్రాలను కటుంబీకులు ఎల్వీ ప్రసాద్ ఐ క్లినిక్ అందించడం జరిగింది.ఈ సందర్భంగా కాగితాల మధు మాట్లాడుతూ మరణాంతరం మరోకరికి చూపునిచ్చే అవకాశం పొందాలంటే నేత్రధానం చేయాలన్నారు. వ్యక్తి మృతి చెందిన 6గంటల లోపు నేత్రధానం చేయడం వల్ల చనిపోయిన కూడా మరో ఇద్దరి జీవితాల్లో బతికి వెలుగులు నింపే అవకాశం ఉంది. మరనానంతరం ప్రతి ఒక్కరు నేత్ర దానం చేసి అంధులకు చూపు కలిగించాలని మండలం కేంద్రంలోని ప్రజలకు అవగాహన కల్పించారు. మండలంలో ఆరోగ్యావంతమైన వ్యక్తులు ఎవరైనా చనిపోతే 9908806285 నెంబర్ కి ఫోన్ చేయడం ద్వారా అవగాహన కల్పించిన నేత్రలను హైదారాబాద్ ఎల్వి ప్రసాద్ కంటి హాస్పిటల్ కి పంపిస్తామని కాగితాల మధు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అరుణ సురేందర్ ,మార్కెట్ డైరెక్టర్ శ్యాంసుందర్ రెడ్డి, రామాంజనేయులు, కేశవులు, వెంకటంపల్లి మాజీ డీప్టీ సర్పంచ్ రామస్వామి, మహేష్, వెంకటస్వామి, రామకృష్ణ, మాసయ్య, యాదయ్య పాల్గొన్నారు.

సబ్సిడీ చేప పిల్లల పంపిణీ

నారాయణపేట టౌన్,నవంబరు 04 ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం మత్స్యకారుల అభ్యున్నతి కోసం ఉచితంగా అందజేసే చేప పిల్లలను సోమవారం మత్స్యకార సంఘం నాయకులు, ఎంపిడి ఓ ఆధ్వర్యంలో దామరగిద్ద మండల మల్‌రెడ్డిపల్లి గ్రామ చెరువులో 33750 చేప పిల్లలను చెరువులో విడిచారు. కార్యక్రమంలో మత్స్య సహకార సంఘం కమిటి అధ్యక్షులు, ఎస్.హన్మంతు, ఉపాధ్యక్షులు అరవింద్, కార్యదర్శి మాణిక్, కమిటి సభ్యులు ఎస్. మాణిక్యప్ప, సాయిలు, బాలరాజ్, బోయిని తిపన్న,గురు రాజశేఖర్,పెరుమాలు,విషప్ప,శివకుమార్, అశోక్‌గౌడ్ ఉన్నారు.

రిజర్వాయర్లను సందర్శించిన ఇరిగేషన్ అధికారులు, కాంగ్రెస్ నాయకులు

అయిజ నవంబరు 4 ప్రభాతవార్త: పట్టణానికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు సోమవారం జిల్లా ఇరిగేషన్ అధికారులతో కలిసి మండల సమీపంలోని నాగర్‌దొడ్డి ముచ్చొనిపల్లి రిజర్వాయర్లను సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏఐసిసి కార్యదర్శి అలంపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఎస్ఏ సంపత్ కుమార్ ఆదేశాల మేరకు రిజర్వాయర్లను సందర్శించడం జరిగిందని ఇందులో భాగంగా జిల్లా ఇరిగేషన్ అధికారులు స్పందించి రైతులకు సకాలంలో నీటి వృధా జరగకుండా నీటి సరఫరా చేయాలని చర్చించినట్లు తెలిపారు. నాగర్‌దొడ్డి రిజర్వాయర్ మరియు ముచ్చోనిపల్లి నుండి మండల రైతులకు నీటి పారుదల ఉందని ఈ రెండు రిజర్వాయర్లు గద్వాల్ నియోజకవర్గంలో ఉన్నాయి. కాబట్టి మా రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా నీరు వదలని జిల్లా ఇరిగేషన్ అధికారులకు సూచించినటఱ్లు తెలిపారు. అలాగే రైతులు కూడా ఆ నీటి వృధా చేయకుండా వాడుకోవాలని అందరు వారి పంటకు నీటి అవసరం లేదు అనుకుంటే వెంటనే అడుకట్టా వేయాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతు సంఘం అధ్యక్షులు మేకల నాగిరెడ్డి, కాంగ్రెస్ నాయకులు శ్రీధర్, రాష్ట్ర అధికార ప్రతినిధి షేక్షవాలి ఆచారి, కౌన్సిలర్ గిత్తల దేవరాజు, జిల్లా అధికార ప్రతినిధి సంధ్య, పోగు మైనర్ బాబు, కాంగ్రెస్ నాయకులు దేవేందర్, మల్లికార్జున్, కాంగ్రెస్ నాయకులు, రైతులు తదితరులు పాల్గొనడం జరిగింది.

మహిళల రక్షణే షీ టిమ్స్ ప్రధాన లక్ష్యం

◆ గద్వాల జిల్లా ఎస్పీ శ్రీనివాస్‌రావు

విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న షిటీం అధికారులు

గద్వాల నవంబరు 4, ప్రభాతవార్త: మహిళలు. యువతులు, బాలికలు ఆకతాయిల వలన గానీ ఇబ్బందులు ఎదుర్కోంటున్న ట్లయితే నిర్భయంగా పోలీస్ షిటిమ్స్‌ను సంప్రదించ వచ్చని జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు అన్నారు. గత నెలలో జిల్లాలో షీ టీం చేపట్టిన కార్యక్రమాల గురించి, షిటీమ్ పనితీరు, ప్రజలు షిటీంను ఉపయోగించాల్సిన అంశాల గురించి తెలియజేశారు. విద్యార్థినులు,మహిళలు అన్యాయానికి గురైనప్పుడు భయపడొద్దని, ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేసే నిందితులపై ఖచ్చితంగా చర్యలు తీసుకుంటామన్నారు. కళాశాల,పాఠశాలల విద్యార్థినులు ర్యాగింగ్, ఈవ్ టీజింగ్‌లకు గురైనా,మహిళలు పనిచేసే ప్రదేశాల వద్ద వేధింపులకు గురైన, బాలికలపై ఎవరైనా లైంగిక వేధింపులకు పాల్పడినా వెంటనే నిర్భయంగా షీటీమ్ లేదా పోలీసులను ఆశ్రయిస్తే సత్వర న్యాయం చేకూరుస్తామని ఎస్పీ తెలిపారు.షీటీమ్స్ ద్వారా జిల్లా వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని జిల్లా వ్యాప్తంగా షీటీమ్స్ అక్టోబరు మాసంలో 58 హోటల్స్‌ను సందర్శించి నిఘా ఉంచడం జరిగిందని అన్నారు. వేధింపులకు సంబంధించి 7ఫిర్యాదులు రాగ 5ఫైర్ కేసులు నమోదు చెయ్యడం జరిగిందని అన్నారు.4 రెడ్ హ్యాండెడ్ కేసులు, 6 పెట్టి కేసులు నమోదు చేసినట్లు వివరాలను వెల్లడించారు.మహిళలు సామాజిక మాధ్యమాలైన ఫేస్‌బుక్,వాట్సాప్,ఇన్స్టాగ్రామ్ వినియోగంలో జాగ్రత్తలు వహించాలని వాటిలో ఫోటోలు, వీడియోలు పోస్టు చేసే సమయంలో వ్యక్తిగత భద్రతకు సంబంధించి అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. షీటీమ్స్ ను నేరుగా సంప్రదించలేని వారు 8712670312 ఫోన్ నెంబర్‌కు లేదా డయల్ 100కు ఫోన్ చేసి సమాచారం అందించాలని వారి వివరాలను గొప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. షీటీమ్స్ ద్వారా జిల్లా వ్యాప్తంగా పబ్లిక్ ప్లేసెస్, రైల్వే స్టేషన్, డిగ్రీ కాలేజీలో , ఇంటర్ కాలేజిలో స్కూల్స్‌లో మొత్తం 17 అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందని తెలిపారు. అంతే కాకుండా కళాబృందాల ద్వారా కూడా షీటీం అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు ఎస్పీ తెలిపారు.

చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు

◆ వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్

పోలీస్‌స్టేషన్‌లో రికార్డులను తనిఖీ చేస్తున్న జిల్లా ఎస్పీ రావుల గిరిధర్

వనపర్తి రూరల్ నవంబరు 04 ప్రభాతవార్త : వనపర్తి జిల్లా పరిధిలోని వనపర్తి రూరల్ పోలీస్‌స్టేషన్‌ను వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ ఆకస్మికంగా తనిఖీ చేసి స్టేషన్‌లో రికార్డ్స్‌ను,పరిసరాలను పోలీస్ స్టేషన్ రిసెప్షన్, లాకప్ ,మెన్ బ్యారేజ్,టెక్నికల్ రూం, పరిసరాలను పరిశీలించి,పోలీస్‌స్టేషన్ పరిధిలో ఎక్కువగా ఎలాంటి నేరాలు జరుగుతున్నాయి,ఏ ఏ ప్రాంతాలలో నేరాలు, ఎక్కువగా జరుగుతున్నాయి,ఎస్సి ,ఎస్టి అట్రాసిటీ కేసుల నమోదు వివరాలు, నేరస్థుల ప్రస్తుత పరిస్థితులు ఏ విధంగా ఉన్నవి తదితర వివరాలను పెండింగ్ లో ఉన్న కేసులు,దర్యాప్తు వివరాలను వనపర్తి రూరల్ పోలీస్ స్టేషన్ 2వ ఎస్సై బాలయ్యను అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి ఎలాంటి చర్యలు తీసుకోవాలో అధికారులు, సిబ్బందికి సూచించారు.డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించి ప్రమాదాలు నివారించడానికి కృషి చేయాలని తెలిపారు. ఆర్థిక నేరాలకు కట్టడి చేయడానికి సీసీ టీవీ కెమెరాలు అమర్చే విధంగా ప్రజలకు చైతన్య పరచాలని పేర్కొన్నారు.బయల్ 100కాల్ రాగానే వెంటనే ఆయా పోలీస్ స్టేషన్‌ల సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకునిసమస్యను పరిష్కరించేలా చూడాలని,అలాగే బ్లూకోల్ట్స్, పెట్రోల్ కార్ నిరంతరం 24(7) గస్తీ నిర్వహించేటట్లు ఆయా సిబ్బంది ద్వారా చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రతి రోజు ఉదయం సాయంత్రం విజిబుల్ పోలింగ్‌లో భాగంగా వాహనాల తనిఖీలు నిర్వహించాలని తెలిపారు. రాత్రి పెట్రోలింగ్ అధికారులు లాడ్జిలు,పాత నేరస్తులను తనిఖీ చేయాలని తెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే వారిపై కేసులు నమోదు చేయాలని సూచించారు. సైబర్ నేరాల నియంత్రణ గురించి గ్రామాలలోపట్టణాలలో,ప్రజలకు విపిఓలు, పోలీస్ అధికారులు, సిబ్బంది అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.పోలీస్ స్టేషన్‌పరిధిలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై చట్టపరంగా కఠినచర్యలు తీసుకోవాలని తెలిపారు.ఎవరైనాచట్టాన్ని అతిక్రమించిసాధారణ ప్రజానీకానికి ఇబ్బందులు కలిగిస్తే అట్టి వారిపై ఉక్కుపాదం మోపాలని అన్నారు.

కొనుగోలు కేంద్రాలలో కనీసం వసతులు కల్పించాలి

◆ వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

◆ కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేసిన కలెక్టర్

వరి ధాన్యాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్

కొత్తకోట నవంబరు 04 ప్రభాతవార్త : వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతులకు ఇబ్బందులు కలుగకుండా కనీస మౌలిక వసతులు కల్పించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. సోమవారం మధ్యాహ్నం కొత్తకోట మండలం కానాయపల్లిలో పి.ఏ.సి.ఎస్ ద్వారా ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని, మదనాపూర్ మార్కెట్ యార్డులో ఐ.కే.పి ద్వారా ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. వరి ధాన్యం తమ శాతాన్ని,సన్నా రకమా లేక దొడ్డు రకమా అనేది ఎలా తెలుసుకోవాలి అనే విషయాలపై కొనుగోలు కేంద్రాల సిబ్బందిని ప్రశ్నించారు. డిజిటల్ క్యాలిపర్ యంత్రం ఉపయోగించే విధానాన్ని పరిశీలించారు.సన్న రకం వరి ధాన్యానికి మద్దతు ధర క్వింటాలుకు రూ. 2300 తో పాలు అదనంగా 500/- బోనస్ ఇవ్వడం జరుగుతుందని అందువల్ల సన్న రకం, దొడ్డు రకం ధాన్యం కొనుగోలు కేంద్రాలు వేరు వేరుగా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సన్న రకానికి తేమ శాతం 14 ఉండాలని అదే దొడ్డు రకం అయితే 17 శాతం తేమ కలిగి ఉండాలని సూచించారు. దొడ్డు రకం వరి ధాన్యానికి మద్దతు ధర క్వింటాలుకు రూ. 2320/- చెల్లిండడం జరుగుతుంది. అయితే ఈ దొడ్డు రకం వరి కొనుగోలు కేంద్రాలను వేరుగా ఏర్పాటు చేయాల్సి ఉంటుంది.ధాన్యం వర్షానికి తడచిపోకుండ టార్పాలిన్‌లు అందుబాటులో ఉంచుకోవాలని,రైతులకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని సూచించారు. కొనుగోలు చేసిన వరి ధాన్యం బస్తాల పై కొనుగోలు కేంద్రం రిజిస్టర్ నెంబరు క్రమ సంఖ్య సన్న రకం లేదా దొడు రకం అనేది గన్ని బ్యాగుపై ముద్రించాలని సూచించారు. రైతు తెచ్చిన ధాన్యం ఏ రకం అయినదో క్రాప్ బుకింగ్ సమయంలో నమోదు చేసిన వివరాలతో సరిచూసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి కాశీ విశ్వనాథ్,తహశీల్దార్ వెంకటేశ్వర్లు, సింగిల్ విండో సిఈఓ బాలరాజు చారీ,వ్యవసాయ అధికారులు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

కుటుంబ సర్వేలో తప్పులు ఉండొద్దు

◆ సమాచారం పక్కాగా నమోదు చేయాలి

◆ మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి

మాట్లాడుతున్న కలెక్టర్ విజయేంద్రబోయి, కమిషనర్ లక్ష్మారెడ్డి

జడ్చర్ల,నవంబరు 04 ప్రభాతవార్త : మహబూబ్‌నగర్ సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ఎటువంటి తప్పులు లేకుండా సమాచారం సేకరించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి సూచించారు. సోమవారం జడ్చర్ల పట్టణంలో ఎంపిడిఓ కార్యాలయంలో జడ్చర్ల రూరల్ మండలం, బిఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మున్సిపాలిటీ ఎన్యుమరేటర్‌లకు సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేపై శిక్షణ కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈనెల 6,7,8 తేదీల్లో ఇంటింటికి వెళ్లి ఇండ్ల జాబితా తయారీ చేయాలని, ఎన్యుమరేషన్ మ్యాప్‌లో ఏమైనా మార్పులు ఉంటే అప్డేట్ చేయాలని సూచించారు. ఇండ్ల జాబితా తయారీ తర్వాత సమగ్ర సర్వే నిర్వహించడం జరుగుతుందని, సర్వేలో తప్పులు లేకుండా కుటుంబ వివరాలు సమగ్రంగా సేకరించాలని, నాణ్యతగా సర్వే నిర్వహించాలని అన్నారు.శిక్షణలో సందేహాలు నివృత్తి చేసుకోవాలని సూచించారు.జిల్లా కలెక్టర్ వెంట జడ్పీ సీఈఓ వెంకటరెడ్డి, ఎంపిడిఓ విజయ్‌కుమార్, ఎంపిఓ సరోజ,ఎంఈఓ మంజుల, తహసిల్దార్బ్రహ్మం,మున్సిపల్‌కమిషనర్ లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.

సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

రజని, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి

వనపర్తి టౌన్ నవంబరు 04 ప్రభాతవార్త: చట్టాల అవగాహనతో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి వి.రజని అన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన న్యాయ విజ్ఞాన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చదువుతో పాటు పిల్లలు విద్యార్థి దశలోనే చట్టాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. మైనర్ పిల్లలు వాహనాలను నడపడం చట్టరీత్యా నేరం, వాహనాదారులకు డ్రైవింగ్ లైసెన్స్, హెల్మెట్లు తప్పని సరిగా ఉండాలన్నారు. ట్రిబుల్ రైడింగ్ పాల్పడితే శిక్షలు కఠినంగా ఉంటాయన్నారు.మైనర్ పిల్లలపై లైంగిక దాడులకు పాల్పడితే పోక్సో చట్టం ప్రకారం కఠిన శిక్షలు ఉంటాయన్నారు. బాల కార్మికుల చేత పనులు చేయించడం చట్ట వ్యతిరేకమాన్నారు. వేగంగా అభివృద్ధి చెందుతున్న సాంకేతిక టెక్నాలజీతో సైబర్ నేరాలు పెరిగిపోతున్నాయిఅన్నారు.సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. లోక్ అదాలత్ ఆధ్వర్యంలో ఉచిత న్యాయ సేవలు అమలు అవుతున్నాయని వీటిని సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. లోక్ అదాలత్ సేవలకు టోల్ ఫ్రీ నెంబర్ 15100 సంప్రదించాలన్నారు. లోక్ అదాలత్‌లో ఇరువర్గాల కక్షదారులకు రాజి మార్గం ద్వారా సెటిల్మెంట్ చేయడం జరిగింది. ఆప్పీల్ చేసుకునే అవకాశం లేదన్నారు. న్యాయవాదుల సంఘం ఉపాధ్యక్షుడు సచ లీగల్ కౌన్సిల్ దేగల కృష్ణయ్య మాట్లాడుతూ మహిళా సమస్యల పరిష్కారం కోసం ఎన్నో చట్టాలు ఉన్నాయని వాటిని ఉపయోగించుకుంటే ఎంతో ప్రయోజనం కలుగుతుందన్నారు. న్యాయవాది నరేందర్ బాబు, వైస్ ప్రిన్సిపల్ లావణ్య,అధ్యాపకులు, విద్యార్థులు, లోక్ అదాలత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రాజేశ్వరి మృతి పై సమగ్ర విచారణ జరిపించాలి

గద్వాల, నవంబరు 4, ప్రభాతవార్త: మల్దకల్ మండలంలోని బిజ్వారం గ్రామంలో ఇటీవల అవమాన భారంతో పురుగుల మందు తాగి మృతి చెందిన మైనర్ బాలిక వడ్డెర రాజేశ్వరి మృతి చెందిన మైనర్ బాలిక వడ్డెర రాజేశ్వరి మృతి పై సమగ్ర విచారణ జరిపించాలని దోషులను కఠినంగా శిక్షించాలని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ లు డిమాండ్ చేశారు. రాజేశ్వరి కుటుంబాన్ని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్, ఆర్ఎస్, ప్రవీణ్ కుమార్, మాజీ చైర్మన్ లు ఇంతియాజ్ ఇసాక్, ఆంజినేయులు గౌడ్, నాయకులు వెంకట్రాములు, కుర్వ విజయ్ కుమార్, పల్లయ్య, తిరుమల్ తదితరులు పాల్గొన్నారు.

బెల్టుషాపులపై ఎక్సైజ్ నియంత్రణేది..!?

మొదటి పేజీ తరువాయి భాగం..

విక్రయిస్తున్నారనే ఆరోపణలు లేకపోలేవు. రహదారులకు కనీసం 500మీటర్ల దూరం ఉండాలన్న నిబంధన ఇక్కడ వర్తించడంలేదు. ఇంత జరుగుతున్నా నియంత్రించాల్సిన ఎక్సైజ్‌శాఖ అధికారులు నిమ్మకు నీరెత్తిన చందంగా తమకేమి పట్టనట్టగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు స్థానికుల నుంచి బాహాటంగా వివనస్తు న్నాయి. నామమాత్రపు చెకింగ్‌లతో చేతులు దులుపేసుకుంటున్నారనే ఆరోపణలూ ఉన్నాయి.

వీధికో బెల్టుషాపు: మండంలోని గ్రామాలు,భూత్పూర్ పట్టణంలో మంచినీళ్లయినా దొరకక పోవచ్చునేమోకానీ బ్లాక్‌లో మందు విచ్చల విడిగా లభిస్తోందని తెలుస్తోంది.వీధికో బెల్టుషాపు వెలసి మందు బాబుల సంఖ్యను పెంచుతున్నాయనే ఆరోపణలు వినవస్తున్నాయి. వైన్‌షాపుల నుంచి అధికమొత్తంలో కొనుగోలు చేసి బాటిల్ వెంట రు.20 నుంచి రు.50 వరకు బెల్టుషాపుల యజమానులు మందు బాబులనుంచిముక్కు పిండి వసూలుచేస్తున్నట్లు తెలుస్తోంది .క్వార్టర్ బాటిల్‌కు ఒక్కొదానిపై రు.20లు,బీర్ బాటిల్‌కు ఒక్కొ దానిపై రు.30లు,